


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పేదల కష్టాలు నాకు తెలుసు. నేను కూడా పేద కుటుంబం నుంచే వచ్చా. తెలుగుజాతి కోసమే పనిచేస్తున్నాను. ప్రధానమంత్రిగా చేసే అవకాశం వచ్చినా సున్నితంగా తిరస్కరించా. నా జీవితం తెలుగుజాతికి అంకితం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## కురుక్షేత్రంలో కౌరవసేనను ఓడిద్దాం

### మహానాడు ప్రతినిధుల సభలో చంద్రబాబు పిలుపు



**శాసన సభను గౌరవసభ చేసి అస్సెంబ్లీ కి వెళదాం**
**టెక్నాలజీతో క్యాడర్ కు అధిష్టానానికి తగ్గిన అంతరం**
**పి 4 ఫార్ములా తో సంపన్నులుగా పేదలు**
**ఏక్షణంలో ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం**
**ఎన్టీఆర్ మెచ్చిన నగరం రాజమహేంద్రవరం**

వచ్చేది కురుక్షేత్రం. ఆ యుద్ధంలో వైసీపీ కౌరవ సేనను ఓడిద్దాం. శాసన సభను గౌరవ సభ చేసి అసెంబ్లీకి వెళదాం. ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటామని ప్రజలు ముక్తకంఠంతో పలకాలి అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో (3లో)

## టిడిపి జాతీయ అధ్యక్షునిగా చంద్రబాబు

### వరుసగా 14వ సారి ఏకగ్రీవ ఎన్నిక



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షునిగా నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ అధినేత గా చంద్రబాబు ఎన్నిక కావటం వరుసగా ఇది 14వ సారి. రాజమహేంద్రవరం లో జరుగుతున్నా మహానాడు సందర్భంగా శనివారం పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక నిర్వహించారు. ఇందుకోసం ఆరుగురు సభ్యులతో కూడిన ఎన్నికల కమిటీని నియమించారు. అధ్యక్ష పదవికి (2లో)

# జగన్ సమాధానం చెప్పాలి

## వివేకా హత్యపై చంద్రబాబు డిమాండ్



**అసత్య ప్రచారాలతో ఎన్నికలలో లబ్ది**
**హత్యకు సంబందించి ప్రతి ఉదంతం జగన్ కు తెలుసని సిబిఐ చెప్పింది**
**హత్యలు చేయించే వారిని సిఎంగా పెట్టుకుంటే పిల్లల భవిష్యత్ ఏమవుతుంది?**

వివేకా హత్య కేసులో వెలుగు చూస్తున్న వాస్తవాలకు జగన్ సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో ఆ హత్యకు సంబంధించి తనపై నెపం వేసి నారాసుర రక్తచరిత్ర అని రాసి, లబ్దిపొందారని చంద్రబాబు చెప్పారు. రాజమహేంద్రవరం లో జరుగుతున్నమహానాడు కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన ప్రతినిధుల సభలో చంద్రబాబు (2లో)

## గోదావరి తీరంలో పసుపు కెరటం



**మహానాడుకు పోటెత్తిన జనసందోహం**
అంచనాలకు మించి వేలాదిగా ప్రతినిధులు హాజరు
**క్రమశిక్షణకు ప్రతీకగా మహానాడు కార్యక్రమం**
చెమటోడ్చి పనిచేసిన తెలుగు తమ్ముళ్లు
**గోదావరి వంటకాల రుచులతో అందరికీ ఆత్మీయ ఆతిథ్యం**

తెలుగుదేశం పార్టీ మహానాడు శనివారం రాజమహేంద్రవరం లో అంగరంగ వైభవంగా ప్రారంభం అయింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహాలతో మహానాడు బ్రహ్మోత్సవాన్ని తలపించింది. రాజమహేంద్రవరం (2లో)

## ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగానే నిర్ణయాలు

### టిడిపి మహానాడులో రాజకీయ తీర్మానం

**రూ.2 వేల నోట్ల రద్దు నిర్ణయం పట్ల సానుకూలత**
**రూ. 500 నోట్లనూ రద్దు చేయాలని విజ్ఞప్తి**
**ప్రాంతీయ పార్టీగా వున్నా జాతీయ భావాలతోనే నిర్ణయాలు**



దేశ రాజకీయాల్లో ప్రజా శ్రేయస్సు కొరకు తీసుకునే మంచి నిర్ణయాలను స్వాగతించడంలో తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ముందు ఉంటుంది. అందులో భాగంగానే కేంద్రం తాజాగా రూ.2000 నోటు రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ పూర్తిగా ఆహ్వానిస్తోంది. ఇదే సందర్భంలో రూ.500 నోటు కూడా రద్దు చేయాలని సూచిస్తోంది. డిజిటల్ లావాదేవీల్లో భారతదేశం నేడు ప్రపంచంలో మొదటి స్థానానికి చేరుకుని, ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గించడానికి దోహద పడుతోంది. తెలుగు దేశం లక్ష్యం కూడా పేదల ఆదాయం పెంచి వారిని ధనికులుగా చేయాలనే. పారదర్శకత పెరిగి, జవాబుదారీతనం పెరగడానికి డిజిటల్ లావాదేవీల వంటి నిర్ణయాలు దోహద పడతాయి. పారదర్శక పాలన, ఆదర్శ రాజకీయాలు అనేది తెలుగుదేశం ఎప్పుడూ ఆచరించే విధానం అని తెలుగుదేశం పార్టీ రాజకీయ తీర్మానం చేసింది. (4లో)

చైతన్యరథం

# జగన్ సమాధానం చెప్పాలి

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ ఈమేరకు డిమాండ్ చేశారు. వివేకా హత్యకేసులో అసలు దోషి జగనే అని సిబిఐ అఫిడవిట్ తో తేలిపోయిందని చంద్రబాబు చెప్పారు. వివేకాను హత్యచేసి ఊసరవెల్లి ని మించి వేషాలు వేశారని విమర్శించారు. ఇప్పటివరకు వివేకా హత్యలో రోజుకో మాయ మాట చెప్పారని తేలిపోయిందన్నారు. వివేకా హత్య కేసులో జగనే ప్రధాన నిందితుడు. వివేకా హత్య విషయం బయట ప్రపంచానికి తెలియక ముందే జగన్ కు తెలుసని సిబిఐ స్వయంగా చెప్పిందని చంద్రబాబు వెల్లడించారు. హత్యలు చేసే వ్యక్తిని, హత్యలు చేయించే వ్యక్తిని సిఎంగా పెట్టుకుంటే మన పిల్లల భవిష్యత్ ఏమవుతుంది? ఒక్కసారి ఆలోచించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. సొంతపత్రిక, టీవి లను అడ్డుపెట్టుకొని ఇప్పటివరకు నాపై బురద చల్లారు. ఇప్పుడు దర్యాప్తులో వెలుగు చూసిన వాస్తవాలకు జగన్ సమాధానం చెప్పాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు. హత్యకు ముందు, హత్య తర్వాత నిందితులు అవినాష్ రెడ్డి ఇంట్లోనే



వున్నారని చెప్పారు. ఆ విషయాలు అవినాష్ రెడ్డి ప్రతి నిమిషం జగన్ కు వివరించారు అని చందబాబు పేర్కొన్నారు. వివేకా హత్య కేసులో ప్రధాన నిందితుడు జగన్ మోహన్ రెడ్డే అని సిబిఐ పేర్కొందని, హత్యకు సంబంధించి ప్రతి ఉదంతం జగన్ కు తెలిసే జరిగింది అని కూడా సిబిఐ చెప్పిందని, వీటన్నింటికి, పరిణామాలకు జగన్ సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## గోదావరి తీరంలో పసుపు కెరటం



(మొదటి పేజి తరువాయి)

మహానాడు తెలుగుజాతి గర్వపడేలా చరిత్రలో నిలిచిపోనున్నది. దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీలలో కానరాని క్రమశిక్షణ, నిబద్ధత ఈ మహానాడులో కానవచ్చింది. మహానాడు లో తొలిరోజు ప్రతినిధుల సభకు 15 వేలమంది రాగలరని అంచనా వేశారు. అయితే అనూహ్యంగా అంతకు మూడు, నాలుగు రెట్లు అధికంగా ప్రతినిధులు హాజరు కావటంతో ఆ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వేలాదిమంది హాజరైనా క్రమశిక్షణతో సభ జరిగింది. తొలిరోజు పార్టీ ప్రవేశ పెట్టిన పలు తీర్మానాలపై నాయకులు చర్చించి, తర్వాత ఆమోదించారు. మహానాడు తీర్మానాలపై చర్చించేందుకు అన్ని ప్రాంతాలు, వర్గాలకు చెందిన నాయకులకు అవకాశం కల్పించారు. సభావేదిక సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచింది. తొలుత పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు వేదిక అంతా కలియ దిరిగి నాయకులు అందరినీ పేరుపేరునా పలకరించారు. ప్రతినిధుల సభకు హాజరైన వేలాదిమంది కార్యకర్తలకు అభివాదం చేశారు. ఎండవేడిమి తీవ్రంగా వున్నప్పటికీ సభాప్రాంగణం లోపల వున్న వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటించారు. పార్టీ కార్యకర్తలు, వాలంటీర్ లు నిరంతరం, త్రాగునీరు, మజ్జిగ అందజేశారు.

ఘుమఘుమ లాడే గోదావరి వంటకాల రుచులు అందరినీ అలరించాయి. మహానాడు సభా ప్రాంగణంలో దాదాపు 50 వేలమందికి పైగా భోజనాలు సిద్ధం చేశారు. వేలాదిమంది కార్యకర్తలకు టిడిపి ఇచ్చిన ఆతిథ్యం మహానాడుకు మరింత వన్నె తెచ్చింది. మహానాడు ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ అందర్నీ ఆకట్టుకున్నది. తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్కడి రిజిష్టర్ లో సంతకం చేయటంతో ప్రతినిధుల నమోదు కార్యక్రమం ప్రారంభం అయింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గుంటూరు పార్లమెంటరీ కమిటీ కౌంటర్ లో ప్రతినిధిగా నమోదు చేసుకున్నారు. అనంతరం పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ప్రతినిధుల నమోదు కార్యక్రమం పూర్తయింది. ప్రతినిధుల సభలో తొలుత మా తెలుగుతల్లి కి మల్లెపూదండ గీతాలాపన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ అధినేత చంద్రబాబు తొలుత తన ప్రసంగంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాఖల పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ లు ప్రసంగించారు. ముందుగా అజెండా లో పొందుపరచిన విధంగా పలువురు నాయకులు వివిధ అంశాలపై ప్రసంగాలు చేశారు.



## టిడిపి జాతీయ అధ్యక్షునిగా చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికకు సంబంధించి మొత్తం 11 నామినేషన్ లు వచ్చాయని, అన్ని నామినేషన్ లు చంద్రబాబు నాయుడు ను అధ్యక్షునిగా బలపరుస్తూ దాఖలాయ్యాయని ఎన్నికల కమిటీ సభ్యుడు, మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. నామినేషన్ ల పరిశీలన అనంతరం చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు కాలువ శ్రీనివాసులు ప్రకటించారు.





చైతన్యరథం

# కురుక్షేత్రంలో కౌరవసేనను ఓడిద్దాం

(మొదటి పేజ తరువాయి)

భాగంగా శనివారం జరిగిన ప్రతినిధుల సభలో చంద్రబాబు ప్రసంగించారు. చంద్రబాబు తన ప్రసంగంలోఈ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ 1 గా మార్చే సత్తా తెలుగు దేశం పార్టీకే ఉందన్నారు. టెక్నాలజీ ద్వారా క్యాడర్ కు. అధిష్టానానికి అంతరం పోయిందని చెప్పారు. రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు. చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోవాలి. సంపద సృష్టించేది మనమే. సంపదను పంచేది మనమే. పి4 అనే విధానంతో పేదలను సంపన్నులను చేద్దాం అని చంద్రబాబు వెల్లడించారు. ప్రజలు మెచ్చేలా. అదిరిపోయే సంక్షేమం చేద్దాం. రాజమహేంద్రవరం అదిరిపోయింది. రేపు దద్దరిల్లి పోతుంది. రాష్ట్రంలో ఉండే అందరి చూపూ రాజమండ్రి పైనే. అన్ని రోడ్లూ రాజమండ్రి వైపే వస్తాయి. 2024లో ఎన్నికలు వచ్చినా. అంతకంటే ముందు వచ్చినా మనం సిద్ధమే అని ప్రకటించారు. నిరంతరం సంపద సృష్టించి. ఆ సంపదను పేదలకు పంచి. పేదలను ధనికులని చేద్దామని చెప్పారు. జగన్ కు ఆయన ఒక్కడే ధనికుడిగా ఉండాలి. నా సంకల్పం ప్రజలు ధనికులుగా ఉండాలి. దీనికి సారధులు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మహానాడు ప్రత్యేకమైనది. క్యాడర్ లో ఉత్సాహం పెరిగింది. ఎనర్జీ వచ్చింది. ఎవరైనా అడ్డం వస్తే తొక్కుకుంటూ ముందుకు పోతాం అని హెచ్చరించారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున ఆయనను తెలుగు జాతి స్మరించుకుందని. తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన నాయకుడు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్
. అలాంటి మహానాయకుడికి మనం వారసులం. రాజమహేంద్రవరం. ఎన్టీఆర్ మెచ్చిన నగరం. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు రాజమహేంద్రవరం వేదిక
. నన్నయ..ఇక్కడే నడయాడాడు. కందుకూరి వీరేశలింగం ఇక్కడే పుట్టాడు. ఇక్కడే కాటన్ నివసించాడు. ఈ ప్రాంతానికి సాగునీరు ఇచ్చారు అని వివరించారు. కాటన్ చేసిన సేవలకు గాను.ప్రతి ఊళ్లో ఆయన విగ్రహాలు ఉన్నాయి. ఇది ఆయనకు దక్కిన గౌరవమన్నారు.

**మహానాడు చారిత్రాత్మకం**

ఇది చారిత్రక మహానాడు. ఒకవైపు ఎన్టీఆర్ శతజయంతి. మరో వైపు 42 ఏళ్ల ప్రయాణం. తెలుగు జాతిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెడదాం అని సంకల్పం తీసుకుందాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగు దేశం పార్టీ జెండా చూస్తే ఎక్కడా లేని ఉత్సాహం కనిపిస్తుంది. పసుపు రంగు అనేది శుభసూచకం. మన పార్టీ ఎంబ్లమ్ లో నాగలి. చక్రం, ఇల్లు పెట్టారు. రైతులను శాశ్వతంగా గుర్తుపెట్టుకోవాలని నాడు నాగలి పెట్టారు. శ్రమ జీవుల కోసం చక్రం పెట్టారు. పేదల కోసం ఇళ్లు పెట్టాడు. తెలుగు దేశం జెండా. తెలుగు జాతికి అండ. తెలుగుదేశం ఎన్నికల చిహ్నం సైకిల్.ముందు చక్రం అంటే సంక్షేమం. రెండో చక్రం. అభివృద్ధి. ఇప్పుడు ఎలక్ట్రిక్ సైకిల్ వచ్చింది. దాంతో ఇక దూసుకుపోవడమే అని చంద్రబాబు పేర్కొన్నారు. నాలుగేళ్లలో కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేశారు. అరెస్టులు. కేసులు. దాడులకు ఏ ఒక్క నాయకుడు భయపడలేదు.మాచర్లలో చంద్రయ్యను చంపే సమయంలో అతన్ని జై జగన్ అంటే వదిలేస్తా అన్నారు. కానీ ప్రాణాలు వదులుకున్నాడు కానీ. జై జగన్ అనలేదు. జై తెలుగుదేశం అని ప్రాణాలు ఇచ్చాడు. అందుకే చంద్రయ్య పాడె మోశాను. కుటుంబ పెద్దగా కార్యకర్తలకు అండగా ఉంటాను. తోడుగా ఉంటాను అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. అనేక సవాళ్లను ఎదుర్కొని తెలుగు దేశం కార్యకర్తలు నిలబడ్డారు. మీ అందరి త్యాగాలకు సెల్యూట్ చేస్తున్నా. శిరసు వంచి మీకు పాదాభివందనం చేస్తున్నా. భవిష్యత్ లో మిమ్మల్ని ఆదుకునే బాధ్యత నాది అని చెపుతున్నా. ఎన్టీఆర్ శతజయంతి సాక్షిగా. ఈ మహానాడులో చెపుతున్నా మీకు అండగా నేను ఉంటా అని చద్రబాబు ప్రకటించారు.



**సంపద సృష్టి.. పంపిణీ**

సంపద సృష్టించడమే కాదు. పంచడం కూడా తెలిసిన పార్టీ తెలుగు దేశం పార్టీ. ఏపిలో సంక్షేమ పథకాలు మొదలు పెట్టిందే తెలుగు దేశం. రెండు రూపాయలకు కిలో బియ్యం. రైతులకు రూ.50 హార్స్ పవర్ విద్యుత్ ఇచ్చాం. దేశంలో మొదటి సారి పేదలకు పెన్షన్ ఇచ్చిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వెల్లడించారు. 2014లో రూ.200 పెన్షన్ ఉంటే. రూ.2000 చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. 2014 తరువాత వందల సంఖ్యలో పథకాలు అమలు చేశాం. హైదరాబాద్ నగరాన్ని మనమే అభివృద్ధి చేశాం. విభజన తరువాత ఎపిని అభివృద్ధి చేయాలని పని చేశాను. 2029 నాటికి ఎపిని దేశంలో నెంబర్ 1 స్టేట్ చేయాలని పనులు చేశాం అని వివరించారు. వ్యవసాయంలో 11 శాతం వృద్ధి రేటు సాధించాం. ఇరిగేషన్ పై 64 వేల కోట్లు ఖర్చు చేశాం. 16 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాం. ఆ పెట్టుబడులు వచ్చి ఉంటే 30 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవి అని అన్నారు. 2019లో ఒక్కడు వచ్చాడు. ఎన్నో మాటలు చెప్పాడు. మోసం చేశాడు. రాష్ట్రంలో సిఐడి ప్రభుత్వం ఉంది. సిఐడి అంటే కరప్షన్. ఇన్ ఎఫిషియంట్. డిస్ట్రక్షన్ ప్రభుత్వం అని చంద్రబాబు ఆరోపించారు. రివర్స్ టెండర్లు అన్నాడు. పరిపాలనను రివర్స్ చేశారు. ప్రజా వేదిక కూల్చి వేతతో పాలన మొదలు పెట్టాడు. అమరావతికి మనం రూపం ఇస్తే, దాన్ని విధ్వంసం చేశాడు. ప్రపంచంలో రాజధాని లేని రాష్ట్రం లేదు. అమరావతిని నాశనం చేసి రాజధాని లేని రాష్ట్రంగా చేసిన వ్యక్తి జగన్ రెడ్డి
. పోలవరం పూర్తి అయ్యి నదుల అను సంధానం జరిగితే మంచి ఫలితాలు వచ్చేవి. ఒక్క రోడ్డు వేయలేదు. ఒక్క ప్రాజెక్టు కట్టలేదు. ప్రభుత్వ ఉగ్రవాదంతో ఒక్క పెట్టుబడి రాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చెప్పిన జాబ్ క్యాలెండర్ లేదు. జాబ్స్ లేవు. దిశ చట్టం అన్నాడు. ఎక్కడ ఉందో చెప్పాలి. లేని చట్టం పేరుతో రాజమండ్రిలో పోలీస్ స్టేషన్ పెట్టాడు.

ఉద్యోగం రావాలి అంటే ప్రత్యేక హెూదా కావాలి అని నాడు జగన్ అన్నాడు. 25 మందిని గెలిపిస్తే. ప్రత్యేక హెూదా సాధిస్తాను అని ఇప్పుడు మెడలు దించి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాడు.

అమ్మఒడి ఒక నాటకం. నాన్న బుడ్డి వాస్తవం. ఎన్నికల సమయంలో మద్యపాన నిషేదం అని చెప్పిన పెద్ద మనిషి. మద్యం ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చాడు అని విమర్శించారు.

**నాలుగు నెలలు .. 16 అంశాలు**

జగన్ నాలుగేళ్ల తప్పిదాలపై చెప్పాలంటే మన ఒక్క మహానాడు సమయం సరిపోదు. అందుకే ఈ నాలుగు నెలల్లో ఏం జరిగిందో. ఓ 16 ఉదాహరణలు చెపుతానని చంద్రబాబు చెప్పారు. ఎపి నుంచి ఐటి ఎగుమతులు కేవలం 0.02 శాతం. జల్ జీవన్ మిషన్ లో రాష్ట్రం 18 ర్యాంక్. రైతుల ఆత్మహత్యల్లో ఎపి 3 స్థానం. రైతు అప్పుల్లో టాప్. ఎఫ్ డిఐ పెట్టుబడుల్లో రాష్ట్రం స్థానం 14
. రాష్ట్రంలో నేటి అప్పులు రూ.10 లక్షల కోట్లు పైగా
. దేశంలో రిచ్చెస్ట్ సిఎంగా మన సిఎం జగన్. రూ. 510 కోట్లు. రాష్ట్రంలో నిరుద్యోగ రేటు 35 శాతం. నిర్మాణ రంగ సంక్షోభంతో శ్రీకాకుళం జిల్లాలో మే 26.2023 న పురుషోత్తం సాహు అనే భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్య. అయినా ఈ ప్రభుత్వానికి లెక్కలేదు. అన్నమయ్య జిల్లాలో మే 22. 2023 న కృష్ణయ్య (29) అనే యువ రైతు వర్షాలకు పంట దెబ్బతినడంతో ఆత్మహత్య. రూ.1500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలతో సేవల నిలిపివేత. ఏప్రిల్ 18వ గుంటూరు మున్సిపాలిటీలో వైసీపీ కార్పొరేటర్ వేధింపులకు కనపర్తి విమల అనే మహిళఆత్మహత్య. తిరుమలలో గంజాయి వ్యాపారం. మార్చి 28 పట్టుబడిన ఉద్యోగి. 6 నెలల చెత్తపన్ను ఒకే సారి వసూలుకు నిర్ణయం. చిత్తూరు జిల్లాలో త్రాగునీటిని సరఫరా చేసిన వారికి రూ.225 కోట్లు బిల్లులు పెండింగ్. మార్చి 7 న చింతపల్లి మండలంలో అడవి లో ఆడబిడ్డ ప్రసవం. సాలూరు మండలంలో రూ. 4 లక్షలు సొంతంగా పోగేసుకుని రోడ్డు వేసుకున్న గిరిజనులు. అని చంద్రబాబు వివరించారు. నాలుగు నెలల్లో ఇన్ని ఘటనలు జరిగాయి. అందుకే అడుగుతున్నా అంతా సమిష్టిగా పోరాటం చేయాలి అని పిలుపునిచ్చారు. దేశంలో అందరి సిఎం ఆస్తి రూ.508 కోట్లు. జగన్ ఒక్కడి ఆస్తి రూ.510 కోట్లు. ఇతను పేదల ముఖ్యమంత్రి అంటాడు. దక్షిణ భారత దేశంలో తలసరి ఆదాయంలో చివరి స్థానంలో ఎపి. అంటే ధనిక ముఖ్యమంత్రి, పేద ప్రజలు అని చంద్రబాబు పేర్కొన్నారు. జగన్ ఇసుక, మద్యం, భూములు. గనులు. ఇలా ఏది దొరికితే అది దోచుకున్నాడు. నాలుగేళ్లలో రూ. 2.27లక్షల కోట్లు దోచుకున్నాడు అని ఆరోపించారు. దేశంలో ఎక్కువ ధరలు ఉండే రాష్ట్రం ఎపి. ఎక్కడో ఉండే అమూల్ ను ఎపికి తెచ్చాడు ఈ అమూల్ బేబీ అని విమర్శించారు. ఏ స్కీం తీసుకున్నా, అందులో స్కాం ఉంటుంది. ఈ సైకో పొట్ట పెద్ద అబద్ధాల పుట్ట. లేచింది మొదలు అన్నీ అబద్ధాలే. కోడికత్తి డ్రామా చూశారుకదా. ఇప్పుడు వివేకా హత్య పై మొత్తం తేలాలి. రావణాసురుడు సీతను అపహరించి నప్పుడు సాధువు వేషంలో వచ్చాడు. అప్పుడు నమ్మి సీత లక్ష్మణ రేఖ దాటుతుంది. అలాగే ఒక్క చాన్స్ అని వచ్చిన జగన్ దొంగ మాటలు చెప్పి వచ్చాడు. మనం జగన్ ను ఇంటికి పంపాలి. జగన్ రూ. 2000 నోట్లు దాచి పెట్టాడు. టీడీపీ పెద్ద నోట్ల రద్దు డిమాండ్ చేసింది. డిజిటల్ కరెన్సీ రావాలి అనేది మన డిమాండ్. విధానం అని చంద్రబాబు వివరించారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగానే నిర్ణయాలు

(మొదటి పేజి తరువాయి)



రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు లో భాగంగా శనివారం జరిగిన ప్రతినిధుల సభలో పలు తీర్మానాలు ఆమోదించారు. సుదీర్ఘ చర్చ అనంతరం ఈమేరకు రాజకీయ తీర్మానాన్ని ఆమోదించారు. ప్రస్తుత రాజకీయాల్లో డబ్బు ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. రాజకీయ అవినీతితో లక్షల కోట్లు సంపాదించిన అవినీతి నేతలు. ఆ డబ్బుతోనే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. రాజకీయం అంటే ప్రజాసేవ కాదు. సంపాదనే అనే విధానం పెరిగిపోయింది. అవినీతి పరుల చేతుల్లోకి రాజకీయాలు పూర్తిగా వెళ్లిపోతే ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టుగా మారుతారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నా, జాతీయ భావాలున్న తెలుగుదేశం తీసుకునే నిర్ణయాలు ఎప్పుడూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే. అందులో భాగంగానే తెలుగుదేశం నేడు పెద్ద నోట్ల రద్దు చేయాలని మొదటి నుంచి డిమాండ్ చేస్తోంది. తద్వారా డబ్బుతో ఎన్నికల్లో గెలవాలి అనుకునే వారికి కొంత్కెనా కట్టడి ఉంటుంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తెలుగుజాతి చరిత్రలో ఒక నూతన అధ్యాయం అత్యల్ప సమయంలో అత్యధిక ప్రజా మద్దతును పొందడం అద్వితీయం. సరిగ్గా 40 సంవత్సరాల ముందు దేశంలో మరియు రాష్ట్రంలో నెలకొన్న విచిత్రమైన పరిస్థితులను నిశితంగా గమనించి, కలవరపడి, మదనపడి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించారు.



భారతదేశం బ్రిటీష్ వారి దాస్య శృంఖలాలను ఛేదించుకుని స్వతంత్రం సముపార్జించినా బానిసత్వపు పోకడలను విడనాడకపోవడం, స్వార్థ రాజకీయాలు, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల విముఖత, ప్రజా వ్యతిరేక విధానాలు వంటి అస్తవ్యస్త పరిపాలన, పైగా ముఖ్యంగా, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టడం, నందమూరి తారక రామారావుని ఎంతగానో బాధించాయి.'సంఘం శరణం గచ్ఛామి' అన్న బుద్ధుని వాక్కుని స్ఫూర్తిగా గ్రహించి "సమాజమే దేవాలయం %--% ప్రజలే దేవుళ్ళు" అనే సత్యాన్ని ఆలంబనగా చేసుకుని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగు ఆత్మగౌరవమే ఊపిరిగా, నేను మానవతా వాదిని, ఒక తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకుంటూ, ఒక ప్రజా ఉద్యమానికి నాంది పలికారు నందమూరి తారక రామారావు. తెలుగుదేశం పార్టీని అకుంఠిత దీక్షతో, ఒక మహోద్యమంగా ముందుకు నడిపించి విజయం సాధించారు నందమూరి తారక రామారావు. ముఖ్యమంత్రిగా రాష్ట్ర దిశను దశను మార్చివేసిన అపురూపశిల్పి మరియు నవయుగ వైతాళికుడు నందమూరి తారక రామారావు ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చిన అనేక మౌలిక మార్పులు, నూతన శాసనాలు దేశంలోనే తలమానికంగా, ఒక దిక్సూచిగా పరిఢవిల్లడం ఆయన చిత్తశుద్ధికి, దృఢ సంకల్పానికి తార్కాణం. ఆడపిల్లలకు ఆస్తిలో హక్కు మరియు మహిళా విద్యాలయాల స్థాపన, రెండు రూపాయలకే కిలోబియ్యం, సంగం ధరకే చేనేత వస్త్రాలు, రైతులకు విద్యుత్ రాయితీ, పేదలకు శాశ్వత గృహాలు, మండల వ్యవస్థ, తిరుమలలో నిత్యాన్నదానం వంటి ఎన్నో సంస్కరణలకు, మహత్కార్యాలకు నిలువెత్తు నిదర్శనం నందమూరి తారక రామారావు. రాష్ట్ర రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలలో కూడా ఎంతో ప్రభావాన్ని చూపిస్తూ గణనీయమైన గుర్తింపు తెచ్చుకోవడానికి నందమూరి తారక రామారావు కృషి అనన్య సామాన్యం. ఎన్టీఆర్ నాయకత్వంలో 1984 లోక్‌సభ ఎన్నికల్లో అప్పటికే జాతీయస్థాయిలో బలంగా వీస్తున్న రాజకీయ పవనాలను అధిగమించి తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో 30 ఎంపీ సీట్లను సాధించి దేశంలోనే మొట్టమొదటి ప్రాంతీయ పార్టీగా చరిత్ర సృష్టించింది. లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీగా దేశాభివృద్ధిలో తగు పాత్ర పోషించింది. 1988లో ఏర్పడిన కాంగ్రెసేతర జాతీయ స్థాయి పార్టీల సమాఖ్య నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఎన్టీఆర్ ఎంపికవ్వడం జాతీయ స్థాయిలో ఆయనకు లభించిన ఖ్యాతికి నిదర్శనం. 1989లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ ఫ్రంట్ విజయం సాధించడంలో మరియు వి.పి.సింగ్‌ను ప్రధానిగా ఎంపిక చేయడంలోనూ ఎన్టీఆర్ ప్రధాన పాత్ర వహించారు.

ఎన్టీఆర్ తర్వాత తెలుగుదేశం పార్టీ అధినాయకత్వాన్ని చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు. ఎన్టీఆర్ చూపించిన మార్గంలో పయనిస్తూ విలువలతో కూడిన సుపరిపాలన అందిస్తూ ముఖ్యమంత్రిగా అనేక సంస్కరణలు విజయవంతంగా ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. 1996లో జాతీయ స్థాయిలో యునైటెడ్ ఫ్రంట్ ను ఏర్పాటు చేయడంలోను ఆ తర్వాత ప్రధానిగా ఐకే గుజ్రాల్ ఎంపికలోను చంద్రబాబు ప్రముఖ పాత్రను పోషించారు. శ్రీ నారా చంద్రబాబునాయుడు 1999లో ఎన్డీయేకు జాతీయ కన్వీనర్‌గా పనిచేసి, 29 ఎంపీ సీట్లతో తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో గెలిపించి వాజ్‌పేయి జాతీయ సంకీర్ణ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచారు. తరువాత కాలంలో కేఆర్ నారాయణన్, ఏపీజే అబ్దుల్ కలాంలను రాష్ట్రపతులుగా చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు చంద్రబాబు. స్వర్ణ చతుర్భుజి హైవేకు మొదట నెల్లూరు%--%చెన్నై ఏర్పాటు, టెలికాం సంస్కరణలకు ప్రధాని వాజ్‌పేయ్‌ని ప్రభావితం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం సంస్కరణలతో, సుపరిపాలన పారదర్శకతలతో కూడిన ప్రజాభ్యుదయ విధానాలలో దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. అంతర్జాతీయ ఐటీ రంగ సంస్థ మైక్రోసాఫ్ట్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చి ఐటీ విప్లవానికి నాంది పలికింది చంద్రబాబునాయుడు. దేశంలో మొట్టమొదటిసారిగా సంస్కరణలను చేపట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేశారు. బయోటెక్నాలజీ, వాతావరణ సమతుల్యత కాపాడే సమర్థ నీటి వినియోగ మరియు నూతన వ్యవసాయ రంగ విధానాలు ప్రవేశపెట్టిన దార్శనికుడు చంద్రబాబు.రవాణా, మౌలిక వసతులు కల్పనలో దేశానికి ఆదర్శంగా నిలిచారు చంద్రబాబు. ముఖ్యంగా విద్యుత్ మరియు టెలికాం రంగ సంస్కరణలను జాతీయ స్థాయిలో ప్రవేశపెట్టి, ప్రబోధించిన ఘనత చంద్రబాబుదే. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేట్, పార్టనర్‌షిప్ అంటే ఫార్ములా పీ4 అనే నూతన విధానాన్ని ఆవిష్కరింది దానితో సంపద సృష్టించి, ఉద్యోగిత కల్పించి, పేదల్ని ధనికులుగా అభివృద్ధిపరచాలనే పట్టుదలతో శ్రమిస్తున్న నిత్య కృషీవలుడు నారా చంద్రబాబునాయుడు. వైసీపీ హయాంలో పేదల సంక్షేమాన్ని వదిలేసి కక్షసాధింపు రాజకీయాలే ఆజెండాగా పనిచేస్తోంది. సంక్షేమానికి నాంది పలికింది ఎన్టీఆర్. దాన్ని మరింత అభివృద్ధిపరచి సాధికార సంక్షేమాన్ని ఇచ్చారు చంద్రబాబునాయుడు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం సమతుల్యత సాధించడమైంది. భవిష్యత్తులో మరింత బాధ్యత వహించి పేదరికం లేని సమాజాన్ని మరియు సమాజంలో అసమానతలను తొలగించడమే మా కర్తవ్యం.



# అట్టహాసంగా మహానాడు ప్రారంభం












# ఎన్ఆర్ఐ కువైట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు




ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 2 ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను నిర్వహించి, ఎన్టీఆర్‌కి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్‌కి భారతరత్న ఇచ్చేవరకు మనం అందరం ప్రభుత్వం మీద వత్తిడి తేవాలని అన్నారు. ప్రవాస తెలుగు వారు అందరూ ఆయా దేశాలలోని భారత రాయబారి కార్యాలయంలో ఒక విజ్ఞాపన పత్రాన్ని కూడా సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కువైట్ మహాసేన నాయకులకు కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.







## పత్రి క్రియాశీల కార్యకర్త వద్ద ఎన్టీఆర్ గ్రంధాలు: టిడి జనార్ధన్




తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు టి.డి.జనార్ధన్ చైర్మన్‌గా ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ రూపొందించిన శకపురుషుడు ప్రత్యేక సంచిక, నందమూరి తారకరామారావు అసెంబ్లీ ప్రసంగాలు, నందమూరి చారిత్రక ప్రసంగాలు మొత్తం 3 గ్రంధాలతోపాటు టి.డి.జనార్ధన్ వెలువరించిన 'మహాపురుషుడి మైలురాళ్లు' పుస్తకాన్ని రాజమండ్రి మహానాడు వేదికను అలంకరించిన పార్టీ నేతలకు అందించారు. 'మహాపురుషుడి మైలురాళ్లు' పుస్తకం 15 వేల కాపీలను మహానాడులో పాల్గొన్న పార్టీ ప్రతినిధులందరికీ అందించారు. నందమూరి తారక రామారావు పరిపాలనలో జరిగిన చారిత్రాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, తీసుకొన్న గొప్ప నిర్ణయాలు; అదేవిధంగా ఆయన రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో క్రియాశీలపాత్ర పోషించి రాజకీయ వ్యవస్థలో తెచ్చిన విప్లవాత్మక మార్పులపై అందరికీ సమగ్ర అవగాహన కల్పించి.. ఆ మహాపురుషుడి శతజయంతి సందర్భంగా ఘనమైన నివాళి అర్పించడానికి ఈ బృహత్ కార్యక్రమం చేపట్టినట్లు టి.డి.జనార్ధన్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి క్రియాశీల కార్యకర్త వద్ద ఒక 'నిధి'గా ఎన్టీ రామారావు లిటరేచర్‌ను అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సహకారం, ప్రోత్సాహం సంపూర్ణంగా లభిస్తున్నట్లు టి.డి.జనార్ధన్ పేర్కొన్నారు.




## 'మహానాడు'లో నోరూరిస్తున్న గోదావరి రుచులు: పరుచూరి ప్రసాద్



రాజమహేంద్రవరంలో పసుపు పండగ మహానాడు శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. తెలుగు తమ్ముళ్ల సందడితో మహానాడు ప్రాంగణం సందడిగా మారింది. టీడీపీ పార్టీ ఆవిర్భవించి 40ఏళ్లు పూర్తి కావడం, ఎన్టీఆర్ శతజయంతి కూడా ఒకేసారి రావడంతో ఈసారి మహానాడును టీడీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఎన్నికలే లక్ష్యంగా మహానాడులో పొత్తులు, మేనిఫెస్టో, తదితర విషయాలపై క్లారిటీ ఇవ్వనున్నారని. ఇవాళ, రేపు రెండు రోజులపాటు జరిగే మహానాడు కోసం కళ్లు చెదిరేలా భారీ ఏర్పాట్లు చేశారని టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ తెలిపారు. అయితే.. మహానాడులో టీడీపీ నేతలు విజయవాడకు చెందిన అంబికా కేటరింగ్ శివాజీ గోదావరి రుచులతో విందు ఏర్పాటు చేశారు. 3500 మంది సిబ్బందితో సుమారు ఆరు లక్షల మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేసారు మహానాడు ఫుడ్ కమిటీ. మొదటి రోజు మహానాడు ప్రతినిధులు సమావేశంలో సుమారు యాభై వేల మందికి భోజనం అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. పదుల సంఖ్యలో స్టాల్స్, వందల సంఖ్యలో వడ్డించే సిబ్బంది గోదావరి రుచుల వంటకాలతో మహానాడు వేదిక గుమ గుమ లాడుతోంది. ఈ రెండు రోజులు టిఫిన్, లంచ్, డిన్నర్ ఇలా.. మహానాడుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆహారం అందేలా ఏర్పాటు చేశారు. ఎంతమంది కార్యకర్తలు, అభిమానులు వచ్చినా వారికి గోదావరి ప్రాంతంలో దొరికే పలు రకాల స్వీట్స్‌తో పూర్తిగా శాఖాహార భోజనం అందిస్తామని ఫుడ్ కమిటీ సభ్యులు పరుచూరి ప్రసాద్ పేర్కొన్నారు.

# అరాచక పాలనకు అంతం పలుకుదాం: వర్ల రామయ్య

మహానాడు ఒక పండుగ ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు ఓ పర్వదినం అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. శనివారం మహానాడులో భాగంగా ఈ పవిత్ర పర్వదినాన, తెలుగుదేశం పార్టీ అతిరథ మహారథులందరూ అధిష్టించిన ఈ మహానాడు వేదికపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నివేదిక సమర్పించే అద్భుతమైన అవకాశాన్ని నాకందించిన మన ప్రియతమ నేత, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి నా హృదయపూర్వక నమోవాకములర్పిస్తున్నాను. ఆ రోజు ఒక అపూర్వ చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించిన పర్వదినం. అదే 1982 మార్చి 29 యావత్ తెలుగు ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూచిన రోజు. తెలుగుతల్లి పులకించి పరవశించిన శుభదినం. ఆనాడు, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ రాష్ట్ర నేతలను అడుగడుగునా అవమానిస్తున్న వైనాన్ని గమనించిన తెలుగుజాతి ముద్దుబిడ్డ, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే పార్టీని అధికార పీఠాన అధిష్టింపజేసిన ఘనచరిత్ర మనందరికీ విదితమే. ఆ మహా మనిషి జన్మదినం మనందరికీ పర్వదినం. ఆనాటి నుండి తెలుగుదేశం పార్టీ 'మహానాడు' పేరిట ప్రతి సంవత్సరం ఒక జాతరగా జరుపుకుంటున్నాం. ఆ మహనీయుని శత జయంతి చారిత్రాత్మక నగరమైన రాజమహేంద్రవరంలో జరుపుకుంటున్న తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల మహాసభ 'మహానాడు'కు దేశ విదేశాల నుండి తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ నా హృదయపూర్వక వందనం, అభివందనం. తారకరాముని తదుపరి, పార్టీ పగ్గాలు చేపట్టిన మన ప్రియతమ నేత నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఈనాటి వరకు పార్టీని కడు సమర్థవంతంగా నడుపుతున్న తీరు అనన్య సామాన్యం, అజరామరం. మొక్కవోని విశ్వాసంతో, అచంచలదీక్షతో, గుండె ధైర్యంతో ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని ప్రతిపక్ష నేతగా తన విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తున్నారు. ఈనాడు, అవినీతే లక్ష్యంగా పుట్టి తన తండ్రి ముఖ్యమంత్రిత్వాన్ని అడ్డుపెట్టుకుని దోచుకున్న అక్రమ సంపాదనతో అరాచక శక్తిగా మారి మాయమాటలు, అసత్యపు వాగ్దానాలు, ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి అధికారాన్ని చేపట్టిన వైఎస్సార్ పార్టీని అడుగడుగునా నిలువరిస్తూ, తట్టుకుంటూ, అలుపెరుగని పోరాటం చేస్తూ తెలుగుదేశం పార్టీని నడిపిస్తున్న మీ సామర్థ్యం, రాజకీయ చతురత అందరి మన్ననలను పొందటం బహుధా ప్రశంసనీయం. ఈ మహాసభ నారా చంద్రబాబునాయుడు కార్యదక్షతకు, ప్రతిపక్ష నేతగా ఆయన పోరాట పటిమకు, ఆయన అచంచల విశ్వాసానికి అధికార పార్టీ కఠోర నిర్బంధాన్ని సైతం ఛేదిస్తూ, పార్టీని ముందుకు నడిపిస్తూ కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోస్తున్న మన నేతకు ఈ మహాసభ జేజేలు పలుకుతూ హర్షాన్ని వ్యక్తం చేయాలని కోరుతున్నా. 2014 నుండి 2019 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మన రాష్ట్రాన్ని భారతదేశంలో అగ్రగామిగా నిలిపిన మీ ఘనత ప్రశంసనీయం. సమాజంలో పేద, వృద్ధుల గౌరవాన్ని పెంచింది ఆనాడు మీరందించిన రూ.2,000/- సాయం. వికలాంగుల మనస్సు ఆనందపడిరది మీరందించిన రూ.3,000/- సాయంతో. రైతుల కన్నీరు తుడిచింది మీరందించిన రైతు రుణమాఫీ పథకం. డ్వాక్రా మహిళల కష్టాలు తీర్చింది మీరు వారికిచ్చిన ఆర్థిక సాయం. రాష్ట్రంలో రానున్న కరువును గుర్తించి, భూమిలో తేమలేదని గమనించి మీరు చేపట్టిన ఇంటింటా ఇంకుడుగుంతలు. వ్యవసాయ పొలాల్లో ఫాంపాండ్స్ మీ దూరదృష్టికి నిదర్శనం, మాకందరికీ గర్వకారణం. భారతదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో కృష్ణా-గోదావరి నదులను అనుసంధానించి కృష్ణా డెల్టా రైతాంగాన్ని పట్టిసీమ ద్వారా ఆదుకున్న తీరు చూపరులను అబ్బురపరిచింది. విమర్శకుల నోళ్లు మూయించింది. రైతుల ఇంట సంతోషాన్ని నింపింది, అపర భగీరథుడిగా మిమ్ములను కీర్తించింది. ఈ మహాసభ, కొన్ని చారిత్రాత్మక



నిర్ణయాలు తీసుకోవలసిన ఆవశ్యకత మన ముందున్నది. మన అధినేతపైనా, పార్టీ ప్రముఖ నాయకులపైనా అధికారంలో ఉన్న ప్రభుత్వం అధికార మదంతో తప్పుడు కేసులు పెడుతూ, అడుగడుగునా నిర్బంధిస్తూ పార్టీ మనుగడను ప్రశ్నార్థకంగా మార్చాలని ప్రయత్నించిన తరుణంలో, మన అధినేత మొక్కవోని ధైర్యంతో ఈ అరాచక ప్రభుత్వాన్ని ఎదిరించి, కార్యకర్తలకు అండగా నిలిచి, పార్టీ కార్యకర్తలకు మనోధైర్యాన్ని నూరిపోశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లజ్జగా, నిస్సిగ్గుగా వ్యవస్థలన్నింటినీ నాశనం చేస్తూ అస్మదీయులను అందలమెక్కిస్తూ సమర్థులైన తస్మదీయులను కూడా అడుగడుగునా ఇబ్బందులపాలు చేస్తున్న వైనం మన అధినేత మనస్సును బాధించింది. అధికారులు సైతం ప్రభుత్వ అరాచకానికి భయపడి పలుచోట్ల అధికార పార్టీకి దాసోహం చేయడం ప్రస్ఫుటంగా కనిపించింది. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం నొక్కుతున్నది. భావ స్వేచ్ఛ పూర్తిగా హరించబడిరది. వ్యవస్థలన్నింటినీ తన గుప్పెట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని హేళన చేసింది. రాజ్యాంగాన్ని పలు సందర్భాల్లో ధిక్కరించింది. స్థానిక సంస్థల ఎన్నికలను ఒక ప్రహసనంగా మార్చింది. ప్రతిపక్షాలు ఎన్నికల్లో పాల్గొన కుండా అడుగడుగునా అధికారగణాన్ని అడ్డుపెట్టుకుని నిలువరించింది. శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. కొన్నిచోట్ల పోలీసు వ్యవస్థ అధికారగణానికి 'జీ హుజూర్' పలికింది. పనికి ఆహార పథకం బిల్లులు మన పార్టీ వారికి చెల్లించలేదు. నీరు-చెట్టు పనుల వెల్లింపులు మన పార్టీ వారికి కావాలనే నిలిపేశారు. రాజకీయ చతురులైన మన నేత న్యాయస్థానాలను ఆశ్రయించి పార్టీ కార్యకర్తలకు అండగా, పెట్టనికోటగా నిలిచారు. సాక్షాత్తూ మన జాతీయ అధ్యక్షుల వారిని పలు దఫాలు ప్రజల మధ్యకు పోకుండా నిలువరించి, ఈ ప్రభుత్వం అభాసుపాల్కెంది. మన అధినేత లక్ష్యంగా పలు తప్పుడు కేసులు బనాయించడా నికి ఈ ప్రభుత్వం బరితెగించి ప్రయత్నించింది. పలు దఫాలుగా ప్రజల మధ్యకు వెళుతూ, జిల్లాలన్నీ పర్యటిస్తూ, కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోస్తూ, పార్టీని పటిష్టపరు స్తున్న నేపథ్యాన్ని గమనించిన అహంకార ముఖ్యమంత్రి, నూతన సంవత్సరం నిశిరాత్రి 12 గంటలకు జీఓ.1 తీసుకొచ్చి, మన అధినేత పర్యటనలను అడ్డుకోవాలని ప్రయత్నించింది. అయినా, మొక్కవోని ధైర్యంతో పార్టీని నడుపుతూ,అవసరమైనచోట తానే కార్యకర్తల ముదుండి ఈ అరాచక పాలనను ఎదురొడ్డి పోరాడుతూ, న్యాయస్థానాలను ఆశ్రయించి జీఓ 1ను రద్దు చేయించిన ధీశాలి మన ప్రియతమ నేత మాన్యశ్రీ నారా చంద్రబాబు గారు. ఆయన కార్యదక్షత చూచి రెట్టింపైన ఉత్సాహంతో తండోపతండాలుగా పార్టీ కార్యకర్తలు రోడ్డుకెక్కడంతో తోక ముడిచింది ఈ అరాచక ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ కొన్ని దురదృష్ట కారణాల వల్ల ఓటమి పాలైనా.. ప్రజాసేవలో, ప్రజలపక్షాన ప్రజా సమస్యలపై అహర్నిశలు పోరాటం చేస్తూ పూర్వ స్థితికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. పార్టీ నాయకులందరూ తరతమ భేదాలు మరిచి పార్టీ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీ పతాక రెపరెపలాడిరచి అధికారం చేపట్టడానికి అనువైన మార్గాలు వెతుకుతూ, పటిష్టంగా ఉన్న మన పార్టీ కార్యకర్తలందరినీ ఏకం చేస్తూ ముందుకు నడుస్తున్న విధానం కూడా అభినందనీయం. తెలంగాణ రాష్ట్రంలో అవిశ్రాంతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మన తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులను కూడా ఈ మహాసభ అభినందిస్తున్నది. అండమాన్ దీవుల్లో కూడా తెలుగుదేశం పార్టీ పతాక రెపరెపలాడటం శుభసూచకం. అండమాన్ పార్టీకి కూడా పార్టీ జాతీయ అధ్యక్షులవారు రాష్ట్ర స్థాయి హోదా కల్పించి అక్కడ పార్టీ పటిష్టతకు పలు సూచనలు చేయడం, ఆ మార్గ నిర్దేశకత్వానికి అనుగుణంగా ఇటీవల జరిగిన అండమాన్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి మున్సిపల్ ఛైర్మన్ పదవి మన పార్టీ అభ్యర్థి చేపట్టడం సంతోషదాయకం. మన అధినేత ముందుచూపుకు నిదర్శనం. ఈ సందర్భంగా అండమాన్ తెలుగుదేశం పార్టీని కూడా ఈ మహాసభ అభినందిస్తున్నది. అధినేత ఆలోచనతో, ముందుచూపుతో, ఈ అస్తవ్యస్థ పాలనకు స్వస్తిపలకటం కోసం "బాదుడే - బాదుడు" కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అధిక ధరలమీద అలుపెరుగని పోరాటం చేసి ప్రభుత్వాన్ని నేలపైకి తెచ్చిన ఘనత, ఆలోచన మన అధినేతదే.. ఆగని ప్రభుత్వ అరాచకాలు ప్రజల ముందు ఉంచడం కోసం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" పేరుతో గడప గడపకు పార్టీని నడిపించి ప్రజలందరూ ఇదేం ఖర్మ జగన్ అనుకునేలా చేసిన ఘనత కూడా మన అధినేతదే.

యువగళం-ఇది ప్రజాగళం: ఈ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు, ముఖ్యంగా, యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిన నేపథ్యంలో, మీకండగా నేనున్నానని ముందుకొచ్చి, 400 రోజులు 4000 కి.మీ పాదయాత్ర చేసి యువతను చైతన్యం చేయడం కోసం, అరాచకపాలనా విధానాన్ని ప్రజలందరికీ తెలియజేయటం కోసం జనవరి 27 వ తారీఖున మన యువనేత, మనందరి ఆశాజ్యోతి, యువకిశోరం శ్రీ నారా లోకేష్ తన తండ్రి ప్రియపాత్రమైన కుప్పం నియోజకవర్గం నుంచి "పాదయాత్ర" ప్రారంభించి అప్రతిహతంగా 110 రోజులుగా సాగుతున్న తీరు బహుధా ప్రశంసనీయం. అధికారపార్టీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ, కాళ్లు బొబ్బలెక్కినా, కళ్లు వాచిపోయినా, యువత భవిష్యత్తే నా లక్ష్యం అంటూ ముందుకు నడుస్తున్న నారా లోకేష్‌ను ఈ మహాసభ అభినందిస్తూ ఆశీస్సులందిస్తున్నది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి సంవత్సరమిది. దేశ విదేశాల్లో ఈ శతజయంతోత్సవాలు కడు వేడుకగా జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆ మహనీయుని కీర్తిగాథలు స్మరిస్తున్నాయి. "శక పురుషునిగా" తెలుగుజాతి యావత్తు ఆయనను కీర్తిస్తున్నది. విజయవాడ, హైదరాబాద్ నగరాల్లో శతజయంతి వేడుకలు కన్నులపండుగగా జరుపుకున్నాం. ఈరోజు నూరవ జయంతోత్సవాన్ని రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ అతిరథమహారథులు సమక్షంలో "మహానాడు" వేదికగా జరుపుకుంటున్నాం. ఈ మహానాడు ఆ మహనీయుని ఆశీస్సులభ్యర్థిస్తున్నది. ఎన్నికల సంవత్సరంలో అడుగుపెట్టాం. మన రాజకీయ ప్రత్యర్థి జిత్తులమారి నక్క, అవినీతి సంపాదనతో మదమెక్కిన పొగరుబోతు. ఆ శక్తిని ఎదుర్కొనే మహాశక్తి మన అధ్యక్షుడు మాత్రమే. వారి అభీష్టాన్ని గుర్తెరిగి, వారి ఆదేశాల మేరకు నడిచి, వారికి అండగా నిలవవలసిన చారిత్రక అవసరం మనముందున్నది. అధికారంలో ఉన్న అవినీతి అనకొండను ఓడిరచడానికి, అధికార మదాన్ని దించటానికి మన అధినేత కార్యదక్షతకు, కఠోర శ్రమకు మనందరం సంపూర్ణ మద్దతిద్దాం. పలనాటి బాలచంద్రులుగా నడుం బిగించి కార్యరంగంలో దూకుదాం. ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉందాం. నాయకుడి మాటే మనకు "సుగ్రీవాజ్ఞ".

ఆర్యా "మీరు ఆదేశించండి మేం పాటిస్తాం" అనే నినాదంతో ముందుకు సాగుదాం. అధికార రాక్షస పాలనకు స్వస్తి పలుకుదాం. అందరం కార్యోన్ముఖులవుదాం. చంద్రబాబుకు జేజేలు పలుకుదాం. "జయం మనదే" అని ముందుకు నడుద్దాం. చివరిగా ఈ మహానాడు వేదికపై ఇందరు అతిరథమహారధుల సమక్షంలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నివేదిక సమర్పించే అవకాశాన్ని అతిసామాన్యుడినైన నాకిచ్చిన మీకు, మీ ఔదార్యానికి సర్వదా కృతజ్ఞుడనని తెలియజేస్తూ ఈ మహాసభ వద్ద శెలవు తీసుకుంటున్నా.

# మహానాడు ప్రత్యేకం

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనపై సమరశంఖం పూరించడమేగాక రాబోయే ఎన్నికల యుద్ధానికి అధినేత చంద్రబాబు ఈ మహానాడులో దిశానిర్దేశం చేయనున్నారు.

– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## మహానాడులో శ్రీశైలం శ్రేణుల సందడి



రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో శ్రీశైలం శ్రేణులు సందడి చేశారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో రాజమండ్రి మహానాడు సభా స్థలికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. మహానాడు సభతో అధికార పార్టీ లో అలజడి సృష్టించడం కాయం. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ఘన విజయం సాధించడం ఖాయం అని టిడిపి శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు.

## మహానాడులో పాల్గొన్న తిక్కారెడ్డి



రాజమహేంద్రవరం వేమగిరిలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలు, మహానాడు కార్యక్రమంలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్‌తో కలిసి మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిక్కారెడ్డి పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమానికి మంత్రాలయం నియోజకవర్గం నుండి 111 ప్రత్యేక వాహనాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## మహానాడులో నెల్లిమర్ల నాయకులు



రాజమండ్రిలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు శనివారం ఉదయం బయలుదేరారు. విజయనగరం పార్లమెంటరీ టిడిపి మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, జిల్లా సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

# వైకల్యాన్ని అధిగమించిన అభిమానం



కొత్తవలస మండలం, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మహానాడుకు బయలుదేరిన శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు, శ్రేణులకు విశాఖపట్నంకు చెందిన ఓ విభిన్న ప్రతిభావంతుడు తన త్రిచక్ర మోటారు వాహనంపై మార్గ మధ్యలో తారసపడ్డారు. ప్రతీ యేటా తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడుకు వెళ్తున్నానని చెప్పారు. అదేవిధంగా భగభగ మండే ఎండను కూడా లెక్కచేయకుండా విశాఖపట్నం నుండి రాజమహేంద్రవరం (వేమగిరి)లో మహానాడుకు వెళ్తుండడం చూసి, శృంగవరపుకోట నియోజకవర్గం యొక్క తెలుగుయువత, టి. ఎన్. ఎస్. ఎఫ్. సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి తమ వాహనాలను ఆపి, దిగి ఆయనతో సెల్ఫీ ఫోటోలు తీసుకోని, ఆయనకు సంఘీభావం తెలిపి, మరింత అత్యంత ఉత్సాహాన్ని మరియు ఆత్మస్తైర్యాన్ని నింపి, స్ఫూర్తిగా నిలిచారు. జోహార్ ఎన్టీఆర్ జై తెలుగుదేశం జై జై చంద్రబాబు నారా చంద్రబాబు నాయకత్వం వర్ధిలాలి. అంటూ నినాదాలు చేస్తూ మహానాడుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చీపురుపల్లి సాగర్ కళ్యాణ్, శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాలు, నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు %ద% ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, నియోజకవర్గం టి. ఎన్. ఎస్. ఎఫ్. ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజు, ఎల్. కోట మండలం తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాథు రాజేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొంప పోతునాయుడు, నిరుజోగి అమ్మతల్లినాయుడు, టీడీపీ కార్యకర్తలు కె. అప్పారావు, యువత, మరియు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



శింగనమల నియోజకవర్గంలో శనివారం శింగనమల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు శ్రావణి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు నిర్వహించారు. బుక్కరాయసముద్రం మండలం శ్రీ వాల్మీకి కళ్యాణ మండపం వద్ద నుండి టిడిపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. నీలారెడ్డిపల్లి గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## శకపురుషుడు ఎన్టీఆర్ : కొండ్రు



రాజమహేంద్రవరంలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి రాజాం నియోజకవర్గం నాలుగు మండలాలు పరిసర ప్రాంత తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావాలని రాజాము నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ పిలుపునిచ్చారు. కోండ్రు మురళీమోహన్ శు క్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలుగువారి పండగ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా దేశ విదేశాల నుంచి ఈ మహానాడుకు లక్షలాదిమంది తరలి రానున్నారని అన్నారు. తెలుగు వారు ఉన్నంతకాలం తెలుగువారి చరిత్ర చెప్పుకున్నంత కాలం తన గురించి చెప్పుకునేలా తనకొంటూ ఒక శకం సృష్టించుకున్న శకపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజానీకం కోరుకుంటుందన్నారు.

## బహిరంగసభ విజయవంతం చేద్దాం



పెడన నియోజకవర్గం పెడన పట్టణం తెలగుదేశం పార్టీ కార్యలయంలో శనివారం తెలగుదేశం పార్టీ కార్యలయంలో పెడన టిడిపి మాజి ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ మీడియాతో మాట్లాడారు. రేపు రాజమహేంద్రవరంలో జరగనున్న మహానాడు బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవం కూడా జరగనున్న నేపథ్యంలో ఈసారి మహానాడు ప్రత్యేకమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.




మహానాడు తొలి రోజు ప్రతినిధుల సభకు హాజరై లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో రక్తదానం చేసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టిడిపి ప్రతినిధులు

# హామీలు మరిచిన జగన్

మాట తప్పను, మడ మ తిప్పను అంటూ ఎన్నికల ప్రచార సమయంలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చిన జగన్ తీరా అధికారంలోకి వచ్చాక ఆ మాటలే మర్చిపోయార నటంలో ఎటువంటి సందేహం లేదు. ముఖ్యంగా మధ్య నిషేధం విషయంలో సీఎం పూర్తిగా మాట తప్పారు. అధికారంలో వచ్చాక మూడు దశల్లో మధ్య నిషేధాన్ని అమలు చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఎక్కడ చూసినా మంచం ఏరులై పారే టట్టు చేస్తున్నారు. మధ్య నిషేధం విధిస్తానన్న తన మాటను తుంగలోకి తొక్కారు. ఆడపడుచుల శ్రేయస్సు కోసం మచ్చ నిషేధం విధిస్తానని పదేపదే జగన్ తన బినామీల చేత నాసిరకం మద్యం తయారు చేయించి అమ్ముతున్నార. మద్యం మార్కెట్లో ఎక్కడ చూసినా జే బ్రాండ్ సరుకే కనిపిస్తోంది. ఆ నాశరకం మందు తాగి అమాయకులు ఆరోగ్యాలు చెడగొట్టుకుంటున్నారు. జగన్ సీఎం అయ్యాక జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్ల ను రద్దు చేశారు. తన బినామీల చేత నాసిరకం మందు తయారు చేయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఈ రకంగా వేల కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలలో అమ్మే మద్యానికి లెక్క జమా ఉండదు. అమ్మకాలలో ఆదాయం ఎంత వస్తుందో తెలుస్తుందన్న భయంతో డిజిటల్ చెల్లింపులకు ఆస్కారం లేకుండా చేశారు. ఇలా దోచుకున్న సొమ్మంతా ఎటు పోతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. జే బ్రాండ్ల మద్యంలో విషరసాయనాలు ఉన్నట్టు చెన్నైకి చెందిన ఎస్జీఎస్ ల్యాబ్ నిర్వహించిన పరీక్షల్లో తేలింది. అయినా జగన్ అవేమి పట్టించుకోకుండా తన ధన దాహానికి మహిళల తాలి బొట్లతో చెలగాటమాడుతున్నారు. మద్యం అమ్మకాల్లో డిజిటల్ చెల్లింపులకు అనుమతి ఇవ్వకపోవడంతో నగదు లావాదేవీలు జగమే మాయ అన్నట్టుగా తయారయింది. ఇలా విక్రయించిన మద్యం ద్వారా వచ్చిన 28 వేల కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలెస్ మళ్ళించారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తన ఎన్నికల మేనిఫెస్టో ఖురాన్ లాంటిదని అబద్ధాలు కుప్పలు తెప్పలుగాగా జగన్ ఎన్నికల ప్రచార సమయంలో చెప్పారు. అటువంటి జగన్ నవరత్నాలలో మద్య నిషేధం లోగోని తీసేసి ప్రజలను పచ్చిగా మోసం చేస్తున్నారు. మద్య నిషేధం విధిస్తే ఇక తమ కాపురాలు చక్కబడతాయన్న ఆశతో వైసీపీకి ఓట్లు వేసి ఆడపడుచులు నిలువనా మోసపోయారు. మద్యపాన నిషేధం మాట మర్చిపోయి రాష్ట్రంలో 2,900 వందలు పైచిలుకు వైన్ షాపులకు అనుమతిలిచ్చి మద్యాన్ని ఏ రులాగా పారిస్తున్నారు. తన అనుచర గణంతో డిస్టర లీలు పెట్టిచ్చి పెద్ద ఎత్తున ఆర్థిక కుంభకోణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ డిస్టరీలు ఉండగా వాటిని పట్టించుకోకుండా జే బ్రాండ్ డిస్టలీలకు 21 వేల కోట్ల రూపాయలు చెల్లింపులు చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో మంచం షాపులు అని తెరిపించి ఉపాధ్యాయుల చేత అమ్మకాలు జరిపించిన ఘనత సీఎం జగన్ కి దక్కుతుంది. మద్య నిషేధం పేరుతో నిలువునా మోసం చేసిన జగన్ నేడు వాకింగ్ స్టోర్స్, వైన్ షాపులు, బార్లు పెట్టి ప్రజలను మద్యానికి బానిసలుగా మారుస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న ఆడపడుచులు మౌనంగా రోదిస్తున్నారు. వారంతా అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తమ తడాఖా చూపించడానికి సమాయత్తమవుతున్నారు.

## వచ్చే మహానాడుకు మళ్లీ టీడీపీ అధికారంలోకి రావాలి: గౌతు శిరీష



వచ్చే మహానాడుకు మళ్లీ టీడీపీ అధికారంలోకి రావాలని గౌతు శిరీష్ మహానాడు వేదికలో పేర్కొన్నారు. ఈ జగన్ మోసపు రెడ్డి పాలనలో మహిళలకు అన్యాయాలు జరుగుతుదని, అవసరం తీరాకా తల్లి, చెల్లిని పక్క రాష్ట్రాలకు పంపిన జగన్ రెడ్డా మహిళల గురించి మాట్లడేది, అమరావతి మహిళలు మీద జగన్ రెడ్డి చేస్తున్న దాష్టికాలకు ఏ ఒక్క మహిళా జగన్ రెడ్డికి ఓటు వేయదని, పాదయాత్రలో అందరి తల మీద చెయ్యి పెడితే అర్థం కాలేదు అది బస్మాసుర హస్తమని ఇప్పుడు అర్ధమయ్యిందని అని ఆరోపించారు. మనుషులతో కాదు రాక్షసులతో మనం పోరాడుతున్నామని, అసెంబ్లీ సాక్షిగా ఇంట్లో ఆడవాడలను భయటకు తెచ్చిన వైసీపీ నాయకులను రాక్షసులు అనక తప్పదన్నారు.

## మోసపూరిత జగన్‌ని మహిళందరూ తరిమి కొట్టాలి: ఆచంట సునీత



మోసపూరిత జగన్ రెడ్డిని మహిళందరూ తరిమి కొట్టాలని, ప్రజలకు సాక్షి పేపర్ ను అడ్డం పెట్టుకొని భారతీ రెడ్డి తప్పుడు రాతలు రాయిస్తున్నారని ఆచంట సునీత మహానాడు సభలో పేర్కొన్నారు. 1.14 కోటి మంది ఉన్న డ్వాక్రా మహిళలను రోడ్డు పాలు చేశారని, అంగన్ వాడీ వర్కర్లను పోలీసులను బూటుతో తన్నించారని, మహిలలను నయవంచనకు గురి చేస్తున్నారని అమె ఆరోపించారు. సభలకు రాకపోతే సంక్షేమ పథకాలు కట్ చేస్తామని మహిళలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

## అన్న పూర్ణాంధ్రప్రదేశ్ కాస్త అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చారు: చింతకాయల విజయ్



అన్న పూర్ణాంధ్రప్రదేశ్ కాస్త అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చారని, స్వప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, ఆంధ్రా వాడికి గౌరవం లేకుండా చేశారని చింతకాయల విజయ్ మహానాడు సభలో వ్యాఖ్యానించారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేదని, ఖూనీ కోరు అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేస్తామంటే నాటకాలాడుతూ దాక్కుంటున్నారని ఆరోపించారు. జీవో నెం.1 పేరుతో బ్రిటీష్ కాలం నాటి జీవోలు తెచ్చారని, మైకులు, కుర్చీలు లాక్కుంటున్నారు. రేపు మేము అధికారంలోకి వస్తే నీకు ఏం లాగాలో మాకు తెలుసన్నారు. చట్టానికి వ్యతిరేకంగా పని చేస్తున్న పోలీసులపై మనం అధికారంలోకి వచ్చాక చట్ట ప్రకరాం చర్యలు తీసుకోవాలన్నారు. డెమోక్రసీ బ్యాక్ స్లైడింగ్ అని హైకోర్టు జడ్జి స్వయంగా అన్నారన్నారు.

## వైసిపి పాలనలో రైతన్నలు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు: దూళ్లిపాళ్ల నరేంద్ర



4 ఏళ్లుగా వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టివేయబడింది. వైసిపి పాలనలో రైతన్నలు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారని మహానాడు వేదికలో దూళ్లిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. వ్యవసాయంలో ఖర్చు, పెట్టుబడులు పెరిగింది. పొలాల్లో పారాల్సిన నీరు సముద్రంలోకి పోతుందని, పంటను కొనే వాడు లేక రైతులు దైయనీయమైన జీవితాన్ని గడుపుతున్నారు. అకాల వర్షాల వలన ధాన్యం చెడిపోతే పట్టించుకోలేదని, ఇంత వరకు పంట నష్టపోయిన ఒక్క రైతును జగన్ రెడ్డి పలకరించాడా? ఒక్క పంట చేనులో అడుగు పెట్టాడా అని ప్రశ్నించారు. పత్రికా ప్రకటనల కోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు కాని రైతనన్న ఆదుకోవడానికి చేతులు రావడం లేదా అని అన్నారు. చంద్రన్న హయాంలో జలవనరులకు రూ.68వేల కోట్లు ఖర్చు పెడితే జగన్ రెడ్డి రూ. 25వేల కోట్లే ఖర్చు పెట్టారన్నారు. పోలవరంపై చంద్రబాబు అలుపెరుగని కృషి చేశామని, పనులు పరుగులు పెట్టించామని, కాని నేడు పోలవరం పనులు పడకేశాయి అని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానంలో ఉందని, పశువులకు ఉచిత బీమా కింద రూ.200 కోట్లు ఇంత వరకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

## మహానాడు ఉత్సవాల్లో పాల్గొన్న కోండ్రు



రాజమహేంద్రవరంలో నిర్వహించే యుగపురుషుడు నందమూరి తారకరామారావు శతజయంతి మహానాడు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్, తెలుగువారు ఉన్నంతకాలం తెలుగువారి చరిత్ర చెప్పుకున్నంతకాలం తనకు ఒక శకాన్ని సృష్టించిన మహనీయుడు శకపురుషుడు ఎన్టీఆర్ అన్నారు. సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి సంక్షేమ కోసం ప్రజల ఆశయాలను బాగా ప్రభావితం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని, తెలుగు ప్రజల గుండెల్లో దశాబ్దాలు గడుస్తున్నా చెరగని సుస్థిర స్థానం సంపాదించుకుని, తెలుగు తెరపై రాముడైనా, కృష్ణుడైనా ఏడుకొండలవాడైనా ఇలా ఏపాత్రయినా ఎన్టీఆర్ చేస్తేనే ఆ పాత్రలకు నిండుదనం అని,నాలుగు దశాబ్దాల పాటు తనను ఆరాధించిన ప్రజలకు ఏదైనా చేయాలనే తపన ఆయన్ని రాజకీయరంగ ప్రవేశం చేసేట్టు చేసిందన్నారు. ఈ అశేష జనవాహినితితో కూడిన మహానాడు ఎన్టీఆర్‌కి అంకితం అన్నారు,అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కోండ్రు కలిసి కాసేపు ముచ్చటించారు. ప్రజా క్షేత్రంలో అలుపెరుగని యువగళం పాదయాత్ర చేస్తున్న లోకేష్‌ను కోండ్రు అభినందించారు.రాష్ట్రంలో సైకో పోయి సైకిల్ వస్తేనే రాష్ట్రానికి స్వర్ణయుగం మొదలవుతుందన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



151 స్థానాలు వచ్చాయన్న అహంకారంతో, అధికారమదంతో కళ్లునెత్తికెక్కి విధ్వంసపాలనకు శ్రీకారం చుట్టారు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజలపక్షానే నిలిచింది. ఏ రాజకీయపార్టీపై, నాయకులపై, ప్రజలపై వ్యక్తిగతంగా కక్ష కట్టలేదు. - అచ్చెన్నాయుడు

# ప్రజలపక్షాన నిలిచిన పార్టీ టిడిపినే : అచ్చెన్నా

42 సంవత్సరాలుగా తెలుగుదేశంపార్టీ అధికారంలోఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలపక్షానే నిలిచిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మహానాడులో అన్నారు. ఆయన ప్రసంగిస్తూ.. తెలుగుదేశంపార్టీ 42 సంవత్సరాలు పూర్తైంది. ఎన్నోమహానాడులు జరుపుకున్నాం. ఈమహానాడుకి చాలాప్రత్యేకత ఉందన్నారు. ఈ మహానాడులో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకల్ని ఈ మహానాడులో జరుపుకోవడం మనందరి పూర్వజన్మసుకృతమన్నారు. 1982 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్నా మనకు ఎలాంటి ఇబ్బందిలేదన్నారు. 2019లో దురదృష్టవశాత్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏమరపాటుతో తప్పుచేసి, రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారన్నారు. "ఒక కొత్త వ్యక్తి రాజకీయపార్టీ పెట్టి సేవచేస్తానంటే నమ్మడంలో అర్థముంది. కానీ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్లు దోపిడీ చేసి, 11కేసుల్లో ముద్దాయిగా ఉండి, 16 నెలలు జైల్లో ఉండివచ్చిన ఒకదోపిడీ దొంగకు ఓట్లేసి ముఖ్యమంత్రిని చేయడం చాలాపెద్ద తప్పు" అని నా వ్యక్తిగత అభిప్రాయమన్నారు.

2014 నుంచి 2019 మే వరకు విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కు నిజంగా స్వర్ణయుగమనే చెప్పాలన్నారు. రూ.16వేలకోట్ల లోటుబడ్జెట్‌తో, చేతిలో చిల్లిగవ్వలేని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, ప్రజలకు సంక్షేమం అందించడం సాధ్యమవుతుందా అని భయపడ్డామన్నారు. సమర్థవంతమైన నాయకుడు మనరాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంతో నిజంగా ప్రజలకు కష్టమంటే ఏమిటో తెలియకుండా పోయిందన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన చంద్రబాబు నాయకత్వంపై, మనపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలు నమ్మకపోవడంతో వారి సానుభూతికోసం కోడికత్తి డ్రామా ఆడిన దుర్మార్గుడు ఈ జగన్మోహన్ రెడ్డి. దానికి అనుకున్నంత సానుభూతి రాలేదని సభ్య సమాజం సిగ్గుపడేలా, తండ్రిలాంటి బాబాయ్‌ను అతి కిరాతకంగా చంపించి, ప్రజలసానుభూతితో ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రం నుంచి వేటాడి, వెంటాడి తరిమికొట్టాల్సిన సమయం వచ్చిందన్నారు.

ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మంత్రులుగా పనిచేసిన మాపై కక్షకట్టారు. తప్పుడుకేసులుపెట్టి హింసించారు. ఆస్తులు పోయినా, సర్వం కోల్పోయినా ప్రాణాలు లెక్కచేయకుండా పార్టీకోసం, రాష్ట్రంకోసం మీరుపడిన కష్టం, చేసిన కృషి మాటల్లోచెప్పలేనిదన్నారు. మాకంటే మీరే ఎక్కువ. తెలుగుదేశంపార్టీ ఎంతసేవచేసినా మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. పటిష్టమైన నాయకత్వం మనకు ఉండబట్టి, రాష్ట్రప్రజల మద్ధతు ఉండబట్టే తెలుగుదేశం నిలవగలిగిందన్నారు.

ఒక ప్రభుత్వంపై ఏవో కొన్నిప్రాంతాలు, కొన్నివర్గాల్లోమాత్రమే వ్యతిరేకత రావడంసహజమే. కానీ జగన్మోహన్ రెడ్డి, అతని పాలనను 5 కోట్ల మంది ప్రజలు ఛీకొడుతున్నాడు. కాండ్రించి ఉమ్మేస్తున్నారని విమర్శించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ...

" ఇటీవల ముఖ్యమంత్రి ఏంమాట్లాడుతున్నాడో మీరందరూ గమనించే ఉంటారు. జగన్మోహన్ రెడ్డి



పేదవాడట.. చంద్రబాబు పెత్తందారట! తాను పేదవాడిని తనకు టీవీలు, పేపర్లు లేవు, ఉండటానికి బంగ్లాలు లేవని మోసపుమాటలతో ప్రజల్ని వంచించడానికి ప్రయత్నిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డిని మహానాడువేదికపై నుంచి ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. దేశంలోని 28రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందరికీ కలిపి రూ.508కోట్లు ఉంటే, మన దోపిడీదారు, మన దొంగ ముఖ్యమంత్రి ఆస్తి రూ.510కోట్లు. ఈ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో చెప్పు? అని ప్రశ్నించారు. మీ నాన్నముఖ్యమంత్రి అయ్యేనాటికి చేతిలో చిల్లిగవ్వలేక ఇంటిని తాకట్టుపెట్టే పరిస్థితికి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, నేడు దేశంలో ధనవంతుడైన ముఖ్యమంత్రి ఎలా అయ్యాడు. 30కిలోల బరువుండే ముఖ్యమంత్రికి 6 ప్యాలెస్‌లు ఉన్నాయి. ఇన్ని ప్యాలెస్‌లు ఉంచుకున్న ఆయన రేపు విశాఖపట్నంలో మరొకటి కట్టి, అక్కడికెళ్లి ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తావంటున్నాడు. హైదరాబాద్, బెంగుళూరు, ఇడుపులపాయ, పులివెందుల, తాడేపల్లిలోని భవనాలు జగన్మోహన్ రెడ్డివికావా? వాటితో ఆయనకు సంబంధంలేదా అని ప్రశ్నిస్తున్నా. ప్రాంతాలమధ్య విబేధాలు సృష్టించి, ప్రజలు తన్నుకుచావడానికే ఉత్తరాంధ్రకు రాజధాని అని మభ్యపెట్టాడు. జగన్మోహన్ రెడ్డి మాటల్ని మేం నమ్మలేదు. మా ప్రాంతానికి రాజధాని వద్దని, వలసలు లేని ఉత్తరాంధ్ర కావాలని, ప్రతి ఎకరాకు సాగునీరు కావాలని ఖరాకండిగా చెప్పాము. అచ్చెన్నాయుడు ఉత్తరాంధ్రద్రోహి, అతను రాజధాని వద్దంటున్నాడని దుష్ప్రచారం చేశారు. జగన్మోహన్‌రెడ్డి దొంగ మాటలు, కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మలేదు. ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు, తనప్రాంతమైన రాయలసీమ వాసులుకూడా పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి, అతనిప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టారు. ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ అబద్ధాలుచెప్పడమే జగన్మోహన్ రెడ్డి పని. నిన్న అమరావతిలో సభపెట్టి సెంటు పట్టాల పేరుతో ప్రజల్ని మోసగిస్తూ, కొత్తనాటకానికి తెరలేపాడు. జగన్ ఇచ్చే సెంటుపట్టాలు దేనికి పనికొస్తాయి? సెంటుస్థలంలో నలుగురుండే కుటుంబం నివాసముండటం సాధ్యమయ్యేపనేనా? నాలాంటి పొడగరులు కాళ్లు చాపుకోవడానికి కూడా సెంటుపట్టాలు పనికిరావు. ఇళ్లుకట్టించి ఇవ్వకుండా ప్రజలను మోసగించడానికు జగన్ సెంటుపట్టాలు తెరపైకితెచ్చాడు. జగన్మోహన్ రెడ్డికి నిజంగా పేదలపై అంతప్రేమ, అభిమానమే ఉంటే చంద్రబాబు వారికోసం రాజధానిలో కట్టించిన 5వేల టిడ్కో ఇళ్లను నాలుగేళ్లుగా వారికెందుకివ్వలేదు? ఇంటితాళాలు పేదలకు ఇచ్చేస్తే వారు సంతోషంగా వాటిలో కాలుపెట్టేవారు. ఆపనిచేయడానికి కూడా ఈ సైకో ముఖ్యమంత్రికి మనసు రాలేదు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి అందరూ ముఖ్యమంత్రులు చేసిన అప్పు కేవలం రూ.2.50లక్షలకోట్లు మాత్రమే. నాలుగన్నర సంవత్సరాల్లో ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి 10 లక్షలకోట్లు అప్పుచేశాడు. ప్రజలరక్తాన్ని పన్నులరూపంలో పిండుకొంటూ రూ.3లక్షలకోట్లు వసూలుచేశాడు. అక్రమమద్యం, ఇసుక, మైనింగ్, భూములకబ్జాతో లక్షలకోట్లు కొల్లగొట్టాడు. రూ.13లక్షల కోట్లలో లక్షా 90వేల కోట్లు పేదలకు ఇస్తే,మిగిలిన సొమ్ము ఎటుపోయిందని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం. ఆ డబ్బంతా జగన్ నేలమాళిగల్లో ఉంది. దానితో వచ్చేఎన్నికల్లో గెలవడానికి ఇప్పటినుంచే కుయుక్తులు మొదలెట్టాడు. ఒకవైపు 5కోట్లమంది ప్రజల వ్యతిరేకత, మరోవైపు తరుముకొస్తున్న బాబాయ్ హత్యకేసుతో జగన్మోహన్ రెడ్డికి నిద్రపట్టడంలేదు. రేపో మాపో బాబాయ్ హత్యవ్యవహారం జగన్ మెడకు చుట్టుకోనుంది. మేం ఎప్పుడో చెప్పాం.. అదే నిన్నసీబీఐ కోర్టులోచెప్పింది. ప్రపంచానికి వివేకామరణవార్త తెలియకముందే జగన్మోహన్ రెడ్డికి మొట్టమొదటిగా తెలిసిందని సీబీఐ న్యాయస్థానంలో చెప్పింది. సీబీఐ అడుగుముందుకేస్తే తనకథ ముగుస్తుందన్న ఆందోళన ముఖ్యమంత్రికి నిద్రలేని రాత్రుళ్లు మిగులుస్తోంది.

నేడు ఎండలు మండిపోతున్నా, మొన్నటివరకు వర్షాలుపడుతున్నా లెక్కచేయకుండా లోకేశ్ బాబు అడుగులో అడుగేస్తూ ప్రభంజనం సృష్టించారు. ఇచ్చినమాటకు కట్టుబడి, రాష్ట్రంకోసం యువత భవిత కోసం తాను ఏమైపోయినా పరవాలేదు అన్న సత్సంకల్పంతో ఆయన పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ప్రజలకోసం మరింతపట్టుదలతో పనిచేసే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నా. మన మహానాడును అడ్డుకోవడానికి జగన్మోహన్ రెడ్డి, అతని ప్రభుత్వం, అతని బ్లేడ్ బ్యాచ్ చేయాల్సిన దారుణాలన్నీ చేశారు. పసుపుమయమైన రాజమహేంద్రవరం, చుట్టుపక్కల ప్రాంతాల్ని చూసి ఓర్వలేక, మనం కట్టిన బ్యానర్లు జెండాలను రాత్రికి రాత్రి బ్లేడ్లతో కోయించారు. ఈ పనిచేసిన జగన్ బ్లేడ్ బ్యాచ్‌ని వదిలి పెట్టేదిలేదు. అధికారంలోకి వచ్చాక జగన్ చేసిన దానికి అతని భరతం పట్టే తీరతాం. ఖబడ్దార్ జగన్మోహన్ రెడ్డి. జగన్ అతనిప్రభుత్వం మహానాడుకి బస్సులు ఇవ్వకపోయినా మహానాడులో ప్రజాభిమానం ఉప్పొంగింది. రేపు రాజమహేంద్రవరం చుట్టుపక్కలప్రాంతాలన్నీ పసుపుసైనికులతో నిండిపోతాయని చెప్పడానికి గర్వపడుతున్నాను." అని ఆయన ప్రసంగించారు.

మన యువనేత నారా లోకేశ్ బాబు ప్రారంభించిన యువగళంయాత్ర ప్రజాగళమై సాగుతోంది. యువగళంతో రాష్ట్రంలో చైతన్యం వచ్చింది. యువగళంయాత్రపై చాలామంది అవాకులు చవాకులు పేలారు. పిచ్చికుక్కల్లా మొరిగారు. అలాంటి వారందరికీ యువగళం పాదయాత్ర నోరు తెరవకుండా చేసింది.

మననాయకుడు ఎప్పటినుంచో చెబుతున్నారు. పెద్దనోట్లు రద్దు చేయాలని.. ఎన్నికల్లో నల్లధనవ్యాప్తిని అరికట్టాలని, ఆయన కోరిక ఇటీవలే ఫలించింది. రూ.2వేలనోట్ల రద్దులో జగన్మోహన్ రెడ్డికి పిచ్చి పట్టింది. నేలమాళిగల్లో దాచిన రూ. 2వేల నోట్ల కట్టల్ని ఎలా మార్చాలా అని తలకొట్టుకుంటున్నాడు.

# అందరికీ ఆత్మీయ అభివందనం
















# గోదావరి తీరం.. పసుపు వర్ణశోభితం













# మహా సంబరం
















చైతన్యరథం

https://www.telugudesam.org/

# ఆరంభం.. అదిరింది

## రాజమహేంద్రవరంలో ఘనంగా ప్రారంభమైన ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు

ఆరంభం అదిరేలా ఎన్టీఆర్ శత జయంతోత్సవాలు ప్రారంభమయ్యాయి. గోదావరి తీరం పసుపు వర్ణశోభితమై కొత్తశోభ సంతరించుకుంది. టిడిపి వ్యవస్థాపకుడు ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా మే 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడుకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానుల రాకతో రాజమహేంద్రవరంలోని వేమగిరిలో పండగ వాతావరణం నెలకొంది. టీడీపీ అధినేత చంద్రబాబు మహానాడు ప్రాంగణానికి చేరుకుని వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడును చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. రెండు రోజుల మహానాడు పండగకు రాష్ట్ర నలుమూల నుంచి వచ్చిన పార్టీ ముఖ్యనేతలు మహానాడు వేదికపై మాట్లాడుతూ వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలను తెలియజేశారు.



## బడుగు బలహీన వర్గాల దేవుడు 'ఎన్టీఆర్'

పెత్తందారీ వ్యవస్థ కబంధహస్తాల్లో నలిగిపోతున్న బడుగుబలహీన వర్గాలు. దళితులకు అండగా నిలిచి. పేదలకు కడుపునిండా తిండి. ఉండటానికి ఇల్లు. కట్టుకోవడానికి బట్ట ఉండేలా గొప్పపథకాలు తీసుకొచ్చిన దేవుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశంపార్టీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ ఎన్.టీ.రామారావుగారి శతజయంతి ఉత్సవాలనేపథ్యంలో అంగరంగ వైభవంగానిర్వహిస్తున్న మహానాడుకి విచ్చేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. "స్వర్గీయ ఎన్.టీ.ఆర్ ఒకశక్తి. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన ధీశాలి. తెలుగుప్రజల ఆశలు ఆడియాశలవుతున్న తరుణంలో నమ్మినప్రజలకోసం తెలుగుదేశంపార్టీని స్థాపించారు. రూ.2లకే కిలోబియ్యం. జనతా వస్త్రాల పంపిణీ. పేదలకుపక్కాఇళ్లు. రాజకీయంగా బీసీలకు రిజర్వేషన్లు. మాండలికవ్యవస్థ తీసుకురావడం. పటేల్ పట్వారీ వ్యవస్థరద్దుచేయడ వంటిగొప్ప పథకాలు తీసుకొచ్చారు. చంద్రబాబుగారు పటిష్టమైన నాయకత్వంలో పల్లెలు. పట్టణాలను అభివృద్ధిపథంలో నడిపారు. చంద్రబాబుగారుచేసిన పనులు. ఎన్టీఆర్ రాజకీయల్లో చూపిన చొరవ ఎప్పటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటాయి. తెలంగాణలో మినీమహానాడు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలుచేపట్టాం. ప్రజల్లోకి వెళితే చంద్రబాబుగారు చేసిన పనులు కళ్లముందు కనిపిస్తున్నాయి. అవిచూసి ఆశ్చర్యపోయిన సందర్భాలు అనేకం. ఎక్కడచూసినా, ఏగ్రామానికి వెళ్లినా తెలంగాణలో ప్రతిఇంటిలో తెలుగుదేశంపార్టీ. స్వర్గీయ ఎన్టీఆర్. చంద్రబాబుగార్లకు సంబంధించిన జ్ఞాపకాలు కనిపిస్తాయి. క్రమశిక్షణ. పట్టుదలకు మారుపేరు చంద్రబాబు. ఆ క్రమశిక్షణతోనే హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధిచేసి ప్రపంచపటంలో నిలిపారు. మా పిచ్చోడు, ఇక్కడున్న సైకోగానీ ప్రజల్ని భయపెట్టే పనులు చేస్తున్నారుగానీ. వారికిఉపయోగపడే పనులుచేయడం లేదు. పసుపుజెండాలు చేతపట్టి యువతీయువకులు ముందునడిస్తేనే తెలుగురాష్ట్రాలకు. తెలుగుప్రజలకు న్యాయంజరుగుతుంది. అని అన్నారు.

## దళితులను విద్యావంతుల్ని చేసిన ఘనత టీడీపీదే



దళితులను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని టిడిపి సీనియర్ నాయకులు నక్కా ఆనంద్ బాబు అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ "టీడీపీ హయాంలో దళితుల కోసం అంబేద్కర్ తీసుకొచ్చిన చట్టాలను పకడ్బందీగా అమలు చేశాం. దేశంలో ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకొచ్చిన నాయకులు చంద్రబాబు నాయుడు. రూ.46వేల కోట్ల సబ్ ప్లాన్ ఎస్సీల కోసం ఖర్చు చేశారు. రాష్ట్రంలో 80 శాతం దళితులు జగన్ రెడ్డిని నమ్మి మోసపోయారు. అందుకే జగన్ రెడ్డి దళిత ద్రోహి. ఎస్సీలకు అన్ని రకాలుగా అన్యాయం చేశారు. దళితుల మీద దాడులు చేయడమంటే వైసీపీ పేటెంట్ రైట్‌లా భావిస్తున్నారు. మాస్క్ పెట్టుకోలేదని డా.సుధాకర్‌ను పిచ్చిగా ముద్ర వేసి చంపేశారు. సుబ్రహ్మణ్యం అనే డ్రైవర్ ను చంపేసి డోర్ డెలివరీ చేయించారు. టీడీపీ హయాంలో దళితులకు అమలు చేసిన పథకాలను రద్దు చేశారు." అని అన్నారు.

## ఏపీని అభివృద్ధి చేయగల సమర్థుడు చంద్రబాబే..



అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ని తిరిగి గాడిలో పెట్టే సత్తా ఉన్న నాయకుడు. అభివృద్ధి పథంలో నడిపగలిగే సమర్థుడు చంద్రబాబు మాత్రమే అని టిడిపి నేత కోమటి జయరాం అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలనను అంతం చేయాలని అమెరికాలో 4 లక్షల తెలుగు వాళ్లు నడుం కట్టారని, తెలుగు తమ్ముళ్లను ఎన్‌ఆర్‌ఐ విభాగం తరుపున ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు ఎన్‌ఆర్‌ఐలు ధృడనిశ్చయంతో ఉన్నామని. ఎంతో మంది ఎన్‌ఆర్‌ఐలు మహానాడుకు తరలివచ్చారని, అమెరికాల్లో 60 నగరాల్లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. న్యూయార్క్ టైమ్ స్క్వేర్స్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రదర్శింపజేశామని తెలిపారు.

## మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయి



రాష్ట్రంలో బీసీ. ఎస్సీ. ఎస్టీ. మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని టిడిపి మైనార్టీసెల్ నేత నాగుల్ మీరా అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగు పడాలంటే బాబు అధికారంలోకి రావాలని. టీడీపీ అంటే బడుగు బలహీన పార్టీ కాబట్టే తెలుగు రాష్ట్రాల్లో అధ్యక్షులుగా బీసీలే ఉన్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ బయటకు వస్తే జగన్ రెడ్డి బెదిరిపోతున్నారని. ఆర్‌ఆర్‌ఆర్‌కు ఆస్కార్ ఇచ్చారు గానీ, నిజంగా ఆస్కార్ అవార్డు జగన్ రెడ్డికి ఇవ్వాలని ఎద్దేవా చేశారు. ప్రజా వేదికను పడగొట్టినప్పుడు. అసెంబ్లీలో చంద్రబాబుని అవమానించినప్పుడు. తుఫాన్ బాధితులను పరామర్శించినప్పుడు. చనిపోయిన వాళ్లను చూసినప్పుడు నవ్వుతున్నాడని. ఇలాంటి వాళ్లనే సైకోలు అంటారన్నారు. మైనారిటీలకు షాదీఖానా నిర్మిస్తే జగన్ రెడ్డి వాటన్నింటిని నిలిపేశారని, షాదీతోఫా, రంజాన్ తోఫాలను రద్దు చేశారని. 2024లో 100 మంది జగన్ రెడ్డిలు వచ్చినా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి కాకుండా ఆపలేరని అన్నారు.

# చంద్రబాబుతోనే సంక్షేమం

## ఎన్టీఆర్ శతజయంతోత్సవాల్లో మాట్లాడిన పలువురు నేతలు

ఆరంభం అదిరేలా ఎన్టీఆర్ శత జయంతోత్సవాలు ప్రారంభమయ్యాయి. గోదావరి తీరం పసుపు వర్ణశోభితమై కొత్తశోభ సంతరించుకుంది. టిడిపి వ్యవస్థాపకుడు ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా మే 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడుకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానుల రాకతో రాజమహేంద్రవరంలోని వేమగిరిలో పండగ వాతావరణం నెలకొంది. టీడీపీ అధినేత చంద్రబాబు మహానాడు ప్రాంగణానికి చేరుకుని వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడును చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. రెండు రోజుల మహానాడు పండగకు రాష్ట్రం నలుమూల అనేక జిల్లాల నుంచి పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు మహానాడు వేదికపై మాట్లాడుతూ చంద్రబాబుతోనే ప్రజాసంక్షేమం సాధ్యమని అన్నారు.

### కార్యకర్తలే టిడిపికి బలగం

తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలే అని తణుకు టీడిపి ఇన్చార్జి రాధాకృష్ణ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ 41ఏళ్లుగా పార్టీ జెండాను తమ భుజస్కందాలపై మోస్తూ తమ ప్రాణాలను సైతం కార్యకర్తలు పణంగా పెడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కోట్లాది మంది కలిగిన ఓ పెద్ద కుటుంబమని, గత నాలుగేళ్లలో దాదాపు 900మంది ఏపీ, తెలంగాణాలో అమరులయ్యారని, పార్టీ కుటుంబ సభ్యులకు సానుభూతిని, అమరులైన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసం అమరులైన కార్యకర్తలకు మహానాడు వేదికపై మౌనం పాటించి సంతాపాన్ని తెలియజేశారు.

### టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చిన ఘనత చంద్రబాబుదే

టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చిన ఘనత చంద్రబాబుదే అని పొడపాటి తేజశ్వి అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ చదువు విలువ తెలిసిన చంద్రబాబు గ్రామాల్లో యువత కోసం 30 నుంచి 300 ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేశారని, నాడు కంప్యూటర్లు కూడు బెడతాయా అని వెక్కరించారని కానీ నేడు అదే ప్రపంచమయ్యిందని అన్నారు. రైతు బిడ్డలు నేడు సాఫ్ట్‌వేర్లుగా ఎదిగారంటే కారణం చంద్రబాబు అని, యువత కోసం చంద్రబాబు పరిశ్రమలు తెస్తే జగన్ రెడ్డి చికెన్, మటన్, ఫిష్ మార్టులు తెచ్చారని ఎద్దేవా చేశారు. జగన్ యువతను ఓటర్లుగా చూస్తే, చంద్రబాబు యువతను లీడర్లుగా చూస్తారన్నారు.

### హామీలు విస్మరించి యువత భవిత నాశనం చేశారు

వాలంటీర్ల ఉద్యోగాలతో యువతను బిచ్చగాళ్లగా మార్చారని పొట్లూరి దర్శిత్ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా తెస్తానని యువతను రెచ్చగొట్టి నేడు మాట తప్పి, మడమ తిప్పారని, నేడు చదువుకోవడానికి, ఉద్యోగాలు చేసుకోవడానికి పక్క రాష్ట్రాలకు వెళుతున్నారన్నారు. తెలుగువాడి స్థాయి అంతర్జాతీయ స్థాయికి చంద్రబాబు తీసుకువెళ్లారని, హామీలను విస్మరించి యువత భవత నాశనం చేశారన్నారు. కాకులు లక్షల సంఖ్యలో ఉంటాయి. కాని అరుదుగా ఉండే నెమలి మన జాతీయ పక్షి లాంటి వారు మన చంద్రబాబు అని అన్నారు.

### జగన్‌కి అధికారంలో ఉండే అర్హత లేదు

జగన్‌రెడ్డికి ఒక్క నిమిషం కూడా అధికారంలోకి ఉండే అర్హత లేదని కే.వరుణ్ కుమార్ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ రౌడీ రాబంధుల రాక్షస ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేశారని, మాకు రావాల్సిన ఉద్యోగాలను కాజేశారని. ఇప్పుడు జగన్ రెడ్డి సీఎం ఉద్యోగం మా యువతే తీసేస్తారన్నారు.

## దాడులు ఆగాలంటే చంద్రబాబు రావాలి



చంద్రబాబు సీఎం అయితేనే మైనారిటీల సంక్షేమం అందుతుందని మైనారిటీలపై దాడులు ఆగుతాయని టీడీపి మైనార్టీ సెల్ నేత ముస్తాక్ అహ్మద్ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ నేడు తెలుగు నేలపై దౌర్జన్యాలు, తెలుగు వాళ్లపై దాడులు వైసీపీకి నిత్యకృత్యమయ్యాయని, ఆఖరికి నారా భువనేశ్వరిపై నిందులు వేసి అవమానించారని. చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి జరిగినా, భార్య అవమానించిన దిగమింగుకున్నారని, కానీ రాష్ట్ర ప్రజలపై దాడులు జరిగితే మాత్రం చూస్తూ ఊరుకోలేకపోతున్నారన్నారు. అరాచకాలు చేస్తున్న జగన్ రెడ్డి తరిమి కొట్టే రోజులు దగ్గర ఉన్నాయని, మహానాడు సభ చూస్తుంటే చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ  స్వీకారం సభలా ఉందన్నారు.

## యువగళంతో తాడేపల్లి ప్యాలెస్‌కు బీటలు



యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అడుగులు వేస్తుంటే తాడేపల్లి ప్యాలెస్ బీటలు వారుతున్నాయని టీడిపి నేత కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ యువతే రాష్ట్రానికి భవిత అని 25 ఏళ్ల క్రితమే చంద్రబాబు నాయుడు గుర్తించి ఐటీకి పెద్ద పీట వేశారని, 300కి పైగా ఇంజనీరింగ్ కాలేజీలకు పెంచారు. ప్రతి రైతుబిడ్డను సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ చేశారని అన్నారు.  గ్లోబల్ సిటీ హైదరాబాద్‌గా కీర్తించబడానికి కారణం చంద్రబాబే అని. ప్రతి సంక్షోభం ఒక అవకాశమని చంద్రబాబు ఎప్పుడూ చెబుతూనే ఉంటారని, బస్సులో పరిపాలన మొదలు పెట్టి నవ్యాంధ్రను ప్రగతి పథంలో నడిపించిన ఘనుడు చంద్రబాబని, జగన్ రెడ్డి వచ్చాక అనేక కంపెనీలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోవడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని అన్నారు.

## మహిళలకు ఆస్థి హక్కు కల్పించిన ఘనత టీడీపీదే



మహిళలకు ఆస్థిలో సమాన హక్కు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందని టీడిపి మహిళానేత తిరువీధుల జోత్స్న అన్నారు. మహానాడు వేదికపై ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ అనుక్షణం మహిళల అభివృద్ధి కాంక్షించారని. ప్రతిసారీ నా ఆడపడుచులంటూ పలకటం ఆనందదాయకమని, టీడీపీ హయాంలో దేశ వ్యాప్తంగా మహిళలకు కమిషన్ తెచ్చారని, మహిళలకు విశ్వవిద్యాలయాల్లో, ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన ఘనత టీడీపీదే అని, మహిళల రిజర్వేషన్ కోసం బిల్లు పెట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## క్రైస్తవ ఆస్తులను దోచుకునేందుకు జగన్‌రెడ్డి కుట్ర

జగన్‌రెడ్డి క్రైస్తవుల ద్రోహి అని టిడిపి మహిళానేత మద్దిరాళ్ల మ్యాని అన్నారు. మహానాడు వేదికపై ఆమె మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రావడానికి విజయమ్మ బైబిల్ పట్టుకొని కన్నీరు పెట్టుకొని రాష్ట్రమంతా పర్యటించిందని, నాడు క్రైస్తవ మిషనీరులు ఇక్కడకు వచ్చి క్రైస్తవ పాఠశాలలను అందిస్తే జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. క్రైస్తవ ఆస్తులను దోచుకునేందకు జగన్‌రెడ్డి కుట్ర పన్నారని, క్రైస్తవులకు క్రైస్తవ భవనాన్ని ఏర్పాటు కోసం 2 ఎకరాల భూమి, రూ.10 కోట్ల నిధులు చంద్రబాబు ఇస్తే జగన్‌రెడ్డి ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. క్రైస్తవలకు బడ్జెట్‌లో రూ.100 కోట్ల నిధులు వెచ్చించిన చరిత్ర చంద్రబాబుదని ఆమె తెలిపారు.

మహానాడు ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

# దళిత, గిరిజన ద్రోహి జగన్

## ఎన్టీఆర్ శతజయంతోత్సవాల్లో పలువురు దళిత, గిరిజన నేతలు

ఆరంభం అదిరేలా ఎన్టీఆర్ శత జయంతోత్సవాలు ప్రారంభమయ్యాయి. గోదావరి తీరం పసుపు వర్ణశోభితమై కొత్తశోభ సంతరించుకుంది. టిడిపి వ్యవస్థాపకుడు ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా మే 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడుకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానుల రాకతో రాజమహేంద్రవరంలోని వేమగిరిలో పండగ వాతావరణం నెలకొంది. టీడీపీ అధినేత చంద్రబాబు మహానాడు ప్రాంగణానికి చేరుకుని వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడును చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. రెండు రోజుల మహానాడు పండగకు రాష్ట్రం నలుమూల అనేక జిల్లాల నుంచి వచ్చిన దళిత, గిరిజనముఖ్యనేతలు మహానాడు వేదికపై మాట్లాడుతూ దళిత, గిరిజన ద్రోహి జగన్ అని, టీడీపీతో వారి అభివృద్ధి సాధ్యమని అన్నారు.

## గిరిజనులను నట్టేట ముంచిన జగన్

జగన్ గిరిజనులను నట్టేట ముంచాడని జగన్ కిడారి శ్రావణ్ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గిరిజనల ప్రాంతంలో రోడ్లు వేస్తే జగన్ రెడ్డి రోడ్లు ధ్వంసం చేశాడని, జగన్ రెడ్డి గిరిజన ప్రాంతాల్లో ఒక్క రూపాయి రోడ్లు వేయడానికి ఇవ్వలేదని, గిరిజన ప్రాంత పేదల సొంతంటి కల నెరవేర్చిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. జగన్ రెడ్డి గిరిజనులకు ఒక్క ఇళ్లు ఇచ్చిన ధాఖలాలు లేవని, టీడీపీ హయాంలో రూ.200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తే నేడు బిల్లులు రూపంలో గుంజుకుంటున్నారని అన్నారు. టీడీపీ హయాంలో గిరిపుత్రులకు వైద్యం అందిస్తే నేడు జగన్ రెడ్డి పాలనలో గిరిజనులు అనారోగ్యం పాలై చనిపోతున్నా పట్టించుకోవడం లేదని, నాడు చంద్రబాబు అరకు కాఫీని ప్రపంచ వ్యాప్తం చేస్తే జగన్ రెడ్డి గంజాయిని ప్రపంచ వ్యాప్తం చేస్తున్నారని విమర్శించారు.



## వ్యవసాయానికి ప్రధాన్యమిచ్చింది టిడిపియే..

వ్యవసాయానికి ప్రధాన్యం ఇచ్చిన ఘనత టీడీపీకే దక్కుతుందని కాట్రగడ్డ ప్రసూన్న అన్నారు. మహానాడు వేదికపై ఆమె మాట్లాడుతూ మహిళల విధిలీతను మార్చిన కందుకూరి వీరేశలింగం పుట్టిన రాజమహేంద్రవరంలో మహానాడు ఏర్పాటు చేయడం గర్వకారణమని, రైతన్నను ఆర్థికంగా పైకి తీసుకురావలన్నదే చంద్రబాబు ధ్యేయమని, నేడు రైతులు ధీన స్థితిలో ఉన్నా కేసీఆర్, జగన్ రెడ్డిలు చోద్యం చూస్తున్నారని అన్నారు.

## దళితులుపై దాడులు దేశంలోనే అత్యధికం

జగన్ రెడ్డి హయాంలో దేశంలోనే అత్యధికంగా దళితులుపై దాడులు జరిగిన రాష్ట్రంగా ఏపీ నెంబర్ 1 స్థానంలో ఉందని టిడిపి ఎస్సీసెల్ నేత ఎం.ఎస్.రాజు అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు, లోకేష్ అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరించారని, చంద్రబాబు నాయుడు విదేశీ విద్యను అంబేద్కర్ పేరును పెడితే దానిని జగన్ రెడ్డి తొలగించారన్నారు. దళితులకు శిరోముండనం చేయించిన హీన చరిత్ర జగన్ రెడ్డిదని, జగన్ నివాసానికి 7 కి.మీ. దూరంలో నాగమ్మ హత్య జరిగితే జగన్ రెడ్డి నోరెత్తలేదన్నారు. అదే పక్క రాష్ట్రంలో జగన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళ హత్యాచారానికి గురైతే అసెంబ్లీ చర్చించారని, జగన్ రెడ్డి అంత కుల ద్రోహి ఎక్కడా లేరని అన్నారు. మరణాలలోను కులాలను చూసి దుర్మార్గుడు జగన్ రెడ్డి అని, టీడీపీలో దళితులకు సముచిత స్థానం ఉంటుంది. అదే వైసీపీలో దళిత నాయకులకు కనీస గౌరవం లేదన్నారు.

## పేద ప్రజల గుండెచప్పుడు చంద్రబాబు

పేద ప్రజల గుండెచప్పుడు చంద్రబాబు అని సామా భూపాల్ రెడ్డి అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని, అకాల వర్షాలతో తెలంగాణ ప్రాంతాల్లో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నా కేసీఆర్ మాత్రం ప్రగతి భవన్ నుంచి భయటకు రాని పరిస్థితి తెలంగాణలో ఉందదన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. సబ్సిడీలు లేవు. రైతన్నలు తీవ్ర దుర్భర పరిస్థితిలో ఉన్నా ఇటు ఆంధ్రాలో కానీ అటు తెలంగాణలో కానీ పట్టించుకున్న నాథుడు లేడని అన్నారు.

## గిరిజన పథకాలను రద్దుచేసిన దుర్మార్గుడు జగన్

గిరిపుత్రిక కళ్యాణ పథకం, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చంద్రబాబు ప్రవేశపెట్టిన 18 పథకాలను రద్దు చేసిన దుర్మార్గుడు జగన్ అని టిడిపి మహిళా నాయకురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మహానాడు వేదికపై ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో చేసి చూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఐటీడీఏలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఐటీడీఏలను తెరిచే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు కాఫీ తోటలను ప్రోత్సహిస్తే జగన్ గంజాయి తోటలను ప్రోత్సహిస్తూ దేశంలో గంజాయి ఎగుమతుల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. చంద్రన్న బీమా, బెస్ట్ అవెలబుల్ స్కూల్స్‌ను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి పేదలకు ద్రోహం చేసిందని, గిరిజనులకు కేటాయించిన బడ్జెట్‌ను గత ప్రభుత్వం 90 శాతం ఖర్చు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం కేవలం 40 శాతమే ఖర్చు చేస్తూ.. గిరిజనులకు వెన్నుపోటు పొడుస్తోంద న్నారు. గత ప్రభుత్వంలో గిరిజన గూడెల్లో కరెంట్ ఫుల్లుగా బిల్లు నిల్‌గా ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వంలో కరెంట్ నిల్‌గా బిల్లు ఫుల్లుగా మారిందని అన్నారు.

## జగన్‌ను సీఎంని చేయడమే అతిపెద్ద తప్పు

2019లో జరిగిన పెద్ద తప్పు జగన్ రెడ్డిని గద్దెనెక్కించడమేనని మహాసేన రాజేష్ అన్నారు. మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ పేరుతో ప్రజల రక్తాన్ని జగన్ రెడ్డి నేరుగా పీల్చేస్తున్నారని, చంద్రబాబు నాయుడు 4 లక్షల మందికి కార్పొరేషన్ లోన్లు ఇచ్చారని, జగన్ రెడ్డి మాత్రం ముగ్గురికి కార్పొరేషన్ చైర్మన్లు పదవులిచ్చి ఏమీ చేసే అవకాశం రాకుండా వారిని బిట్టిబొమ్మల్లా ఉంచారన్నారు. చంద్రబాబు నాయుడు దళిత విద్యార్థులను కార్పొరేషన్ చదువులు చదివిస్తే జగన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు పరిమితం చేశారని అన్నారు.



# అట్టహాసంగా మహానాడు ప్రారంభం












# అట్టహాసంగా మహానాడు ప్రారంభం





















# అట్టహాసంగా మహానాడు ప్రారంభం













# అందరి దృష్టి 'అందరివాడు'పైనే








# అందరి దృష్టి 'అందరివాడు'పైనే

















# జనాభా దామాషాలో అన్నివర్గాలకు న్యాయం

## -- మహానాడులో తీర్మానం --



జనాభా దామాషా లెక్కన అన్ని వర్గాలకు న్యాయం చేస్తాము అని రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో హామీ ఇచ్చింది. మహానాడులో అగ్రవర్ణ పేదల సంక్షేమంపై తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై జరిగిన చర్చలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. తీర్మానంపై చంద్రబాబు వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే.. జగన్ విధ్వంస పాలనలో రాష్ట్ర ఆదాయం దెబ్బతింది. ఒక తుగ్లక్ పాలన, ఒక సైకో పాలన వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. మేధావులు ఆలోచించాలి. ఒకప్పుడు తెలంగాణ కంటే ఎక్కువ ఉన్న ఎపి ఆదాయాలు, ఇప్పుడు తగ్గిపోయాయి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి రాష్ట్రాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. 2019లో ఎపి రెవెన్యూ రూ.66786 కోట్లు. తెలంగాణ రెవెన్యూ రూ.69620 కోట్లు. 2022-23 కు వచ్చే సరికి ఎపి రెవెన్యూ రూ.94916 కోట్లు కాగా, తెలంగాణ ఆదాయం రూ. 132175 కోట్లకు చేరుకుంది.అంటే ఎపి కంటే తెలంగాణ ఆదాయం రూ.37,259 కోట్లు ఎక్కువ. నాడు దాదాపు సమానంగా ఉన్న రెండు రాష్ట్రాల ఆదాయాలు ఇప్పుడు జగన్ విధ్వంస పాలన వల్ల పూర్తిగా మారిపోయాయి. ఎపి కంటే తెలంగాణలో దాదాపు 40 శాతం ఆదాయం అధికంగా వస్తోంది. అక్కడ నాడు చేసిన అభివృద్ధి వల్ల ఆదాయాలు, అమరావతి సహా ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయ్యి ఉంటే నేడు రాష్ట్రం కళకళలాడేది. 2019లో జిఎస్టి వసూళ్లు ఎపిలో రూ.24957 కోట్లు ఉండగా, తెలంగాణలో రూ.18779 కోట్లు మాత్రమే ఉండేవి. అంటే ఎపిలో తెలంగాణ కంటే దాదాపు రూ.6 వేల కోట్లు అదనంగా ఆదాయం వచ్చేది. అయితే 2022-23లో ఎపి జిఎస్టి వసూళ్లు రూ.38840 కోట్లు ఉండగా తెలంగాణ వసూళ్లు రూ.41888 కోట్లకు చేరుకున్నాయి. ఎపిలో ఎటువంటి కార్యకలాపాలు జరగకపోవడం ఎపిలో జిఎస్ టి తగ్గిపోయింది. 2018-19 లో ఎపిలో రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం రూ. 5427 కోట్లు కాగా తెలంగాణలో రూ. 5344 కోట్లు ఉంది. 2022 -23లో ఎపి లో రిజిస్ట్రేషన్ ఆదాయం రూ.8022 కోట్లు ఉండగా, తెలంగాణలో 14,228 కోట్లు గా ఉంది. 2018-19లో సేల్స్ టాక్స్ లో ఎపి ఆదాయం రూ. 21914 కోట్లు ఉండగా, తెలంగాణ ఆదాయం రూ.20290 కోట్లు. 2022-23 ఎపిలో సేల్స్ టాక్స్ ఆదాయం రూ.18,004 కోట్లకు ఉండగా, తెలంగాణ సేల్స్ టాక్స్ ఆదాయం రూ. 29604 కోట్ల కు చేరింది. అంటే 2019లో ఉన్న ఎపిలో ఉన్న సేల్స్ టాక్స్ ఆదాయం కంటే 2023లో ఎపిలో సేల్స్ టాక్స్ ఆదాయం రూ. 4 వేల కోట్లు తగ్గింది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో సేల్స్ టాక్స్ ఆదాయం దాదాపు రూ. 10 వేల కోట్లు పెరిగింది. జగన్ రివర్స్ పాలన వల్ల ఇక్కడ వచ్చిన ఫలితాలు ఇవి. రాష్ట్రంలో మాదిగలు, దూదేకుల వర్గం లో ప్రత్యేక డిమాండ్లు ఉన్నాయి అని చంద్రబాబు వివరించారు.

# మహానాడులో నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై చంద్రబాబుకు నివేదిక సమర్పించిన 'ఆళ్ళ'

రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఈరోజు సాయంత్రం వేదిక మీద ఆముదాలవలస మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం అధ్యక్షులు కూన రవికుమార్ తో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నీరు చెట్టు బిల్లులపై తాజా నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై తెలుగుదేశం పార్టీ నీరు చెట్టు ఫిర్యాదులు భాగం విశేషంగా కృషిచేసి పనులు చేసిన రైతులతోనూ లీగల్ టీం తో సమన్వయం చేసుకొని రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల్లో ఇప్పటివరకు రైతులు



గౌరవ హైకోర్టులో 7,891 రిట్ పిటిషన్లు వేయగా బిల్లులు చెల్లించకపోవడంతో 5024 మంది రైతులు ధిక్కార పిటిషన్లు వేశారని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వీటికి సంబంధించి 726 కోట్ల రూపాయలకు జీవోలు ఇచ్చి 456 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, ఇంకా ధిక్కార పిటిషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 419 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని హైకోర్టు వేసవి సెలవులు అనంతరం జూన్ 13 తర్వాత ఈ బిల్లును కూడా రైతుల ఖాతాల్లో జమ చేయడానికి కృషి జరుగుతుందని చంద్రబాబు నాయుడుకు వివరించారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాగా కృషిచేసి పెండింగ్ బిల్లులు రావడానికి బాధ్యత వహించిన గోపాలకృష్ణరావుకు అభినందనలు తెలియజేసి ఆఖరి రూపాయి రైతుల ఖాతాల్లో జమ అయ్యేవరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎన్టీఆర్ జయంతిని హెరిటేజ్‌డేగా ప్రకటించడం తెలుగువారందరికి గర్వకారణం

## మే 28వ తేదిని హెరిటేజ్‌డేగా గుర్తించిన అమెరికా నగర మేయర్లు





టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుజాతి ముద్దుబిడ్డ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో... మే 28వ తేదిని అమెరికాలోని వివిధ నగరాలలో తెలుగు హెరిటేజ్ డేగా అక్కడి ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందని, ఇది తెలుగువారందరికి గర్వకారణమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆనందం వ్యక్తం చేశారు. రాజమండ్రిలో జరుగుతున్న మహానాడుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండ ఇతర దేశాల నుంచి సైతం పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. మే 28వ తేదిన ఎన్టీఆర్ శతజయంతిని తెలుగు హెరిటేజ్ డేగా గుర్తిస్తూ టెక్సాస్, ఇలినాయిస్, నార్త్‌కెరోలినా తదితర రాష్ట్రాలకు చెందిన మేయర్లు ప్రొక్లమేషన్ ఇవ్వడం గర్వకారణమన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నాట్స్ మాజీ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ తదితరులు శనివారం మహానాడు వేదికగా అధినేత చంద్రబాబుకు ప్రొక్లమేషన్ సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరామ్ ప్రసాద్, రవి మందలపు, కృష్ణ గొంప, సురేష్ కాకర్ల తదితరులు పాల్గొన్నారు. ఎన్ఆర్ఐలు మాతృభూమిని మర్చిపోకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీకి ఎంతో అండగా ఉంటూ పార్టీ అభ్యున్నతికి తోడ్పడుతున్నవారికి భవిష్యత్తులో సుముచిత స్థానం కల్పిస్తామన్నారు.

# వైసిపిని గద్దె దించితేనే పేదలకు న్యాయం: యనమల రామకృష్ణుడు

మహానాడువేదికపై రాజకీయతీర్మానం ప్రవేశపెట్టిన టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు. ఈ సందర్భంగా మహానాడు సభలో మాట్లాడుతూ ఉదయం నుంచి అనేక తీర్మానాలపై చర్చించాం. చివరిగా రాజకీయతీర్మానంపై మాట్లాడుకుందాం. 28న జరగబోయేది క్యాష్ వార్ అని మన అధ్యక్షులు చెప్పారు. క్యాష్ ఉన్నవాళ్లకు, లేనివాళ్లకు మధ్య ఈ వార్ జరగబోతోందని, క్యాష్ ఉన్నవాళ్ల దగ్గరనుంచి లాక్కొని, లేనివారికి అందించడమే క్యాష్ వార అని అన్నారు. దానివల్ల పేదరిక అసమానతలు రూపుమాపాలన్నదే మన లక్ష్యం అని యనమల వ్యాఖ్యానించారు. ఈ లక్ష్యసాధనకోసం రాష్ట్రంలో ప్రతిఒక్కరూ తెలుగుదేశంతో కలిసిరావాలని, మరీ ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాలు భాగస్వాములుకావాలని, సహజ సంపదలు అనేవి ప్రజలకు సంబంధించినవి, అవి వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే రాష్ట్రం దివాళాతీస్తుంది. రాష్ట్ర సంపద రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికే దక్కాలి అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కులాలు, మతాలు, ప్రాంతాలపేరుతో విబేధాలు రెచ్చగొట్టాలని చూసినప్పుడు ప్రజలు జాగరూకతతో ఉండాలి. ఎందుకంటే మనరాష్ట్రం అన్నిరాష్ట్రాలకంటే బాగా వెనుకపడిందని, మనం చాలా నష్టపోతున్నాం, మిగతా రాష్ట్రాలు అభివృద్ధిచెంది, అక్కడిపేదలు ధనవంతులు అవుతుంటే, ఏపీలో మాత్రం ధనవంతులు ఇంకా ధనవంతులు అవుతుంటే, పేదల బతుకులు మరీ దిగజారిపోతున్నాయి అని ఆరోపించారు. ఎన్టీఆర్ రాజకీయాల్లో మార్పులు తీసుకొచ్చారు. 1982లో ఎన్.టీ.ఆర్ తీసుకొచ్చి రాజకీయ మార్పుతో యువతకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఆయన నిర్ణయాలవల్ల రాష్ట్రానికి తెలుగువారికి గుర్తింపు లభించింది. నారా చంద్రబాబునాయుడి నాయకత్వంలో ఆర్థిక సంస్కరణల్లో పెనుమార్పులు చోటుచేసుకున్నాయని, టీడీపీ తీసుకొచ్చిన రాజకీయ మార్పులవల్ల పేదల జీవితాలు మెరుగుపడ్డాయి అని అన్నారు. యువతకు మంచి భవిష్యత్ అందించేందుకు, మహిళలకు ఆర్థికస్వావలంబన, భద్రత అందించడంకూడా ప్రధానమైనవని అన్నారు. రాజకీయం అంటే తెలుగుదేశం చేసే ప్రజాసేవే అని దేశవ్యాప్తంగా ముద్రపడింది. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ప్రధాన భూమిక పోషించారన్నారు. కూటమిని అధికారంలోకి తీసుకొచ్చి, టీడీపీ ప్రమేయంతోనే దేశప్రధానులు ఎన్నికయ్యారన్నారు. చంద్రబాబు కూడా తర్వాత దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని, ఏ ప్రాంతీయపార్టీ కూడా జాతీయ రాజకీయాల్లో తెలుగుదేశంపార్టీ పోషించిన పాత్ర పోషించలేదన్నారు. విజయవాడలో ఎన్టీఆర్ నిర్వహించిన కాంక్లేవ్ లో పెద్దపెద్ద దేశనాయకులు అందరూ పాల్గొన్నారు. ఆనాడున్న కేంద్ర ప్రభుత్వాన్ని తప్పించి, వీ.పీ.సింగ్ ను ప్రధానిని చేయడంలో తెలుగుదేశం పార్టీ ప్రధానపాత్ర పోషించిందన్నారు. చంద్రబాబు ఆలోచనతో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటుచేసి, దేశప్రధానిని నిర్ణయించారు. దేశరాజకీయాల్లో రాష్ట్రరాజకీయాల్లో కీలకమార్పులు తీసుకొచ్చింది తెలుగుదేశంపార్టీనే అని యనమల తెలిపారు. రాష్ట్రం అవినీతిపాలై, దోపిడీలకు, దుర్మార్గాలకు నెలవుగా మారింది. రాష్ట్రప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారంలోఉన్నపార్టీని గద్దెదించితేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆ ఉద్దేశంతోనే చంద్రబాబు క్యాష్ వారు జరగబోతోందని, దానికి కొనసాగింపు రాజమహేంద్రవరం నుంచే ప్రారంభమైందని అన్నారు.



ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు క్యాష్ వార్ లో భాగస్వాములై ఈ ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి లక్షకోట్లు దోచేశాడని టీడీపీ చెబితే, దానిలో 50శాతం సొమ్ము నిజమేనని సీబీఐ, ఈడీలు నిర్ధారించాయి అని వ్యాఖ్యానించారు. రూ.510కోట్లతో జగన్మోహన్ రెడ్డి దేశంలోనే అత్యంత ధనికుడైన ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. అది వైట్ మనీ, కనిపించని బ్లాక్ మనీ ఆయన దగ్గర చాలా ఉందని, నల్లధనం దాచడానికి ఇడుపులపాయలో బంకర్లు తవ్వించాడన్నారు. ఆ డబ్బంతా బయటకు రావాల్సిందే. రూ.2వేల నోటు రద్దు అయ్యింది. అలానే 500 రూపాయల నోటుకూడా రద్దవ్వాలి. అప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయి అని అన్నారు. ఎవరిదగ్గరైతే బ్లాక్ మనీ ఉందో అదంతా పోవాలి. అప్పుడే ఎన్నికల్లో డబ్బుప్రమేయం ఉండదు. అప్పుడే పేదల జీవితాలు బాగుపడతాయి అని అన్నారు. రాష్ట్రంలో మార్పు తీసుకురావడం చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమని అన్నారు. దేశ రాజకీయాలను కూడా తెలుగుదేశంపార్టీ నిశితంగా గమనిస్తోంది. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాల ప్రకారమే భవిష్యత్‌లో పార్టీ నిర్ణయాలు ఉంటాయి అని మహానాడులో యనమల తీర్మాణం చేశారు.

# యనమల ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణంగా మద్దతు: రావుల



మహానాడు వేదికపై రాజకీయతీర్మానాన్ని బలపరిచిన టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా మహానాడు వేదికలో రావుల మాట్లాడుతూ యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నానని అన్నారు. రాజకీయాల్లో తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ ట్రెండ్ సెట్టర్ గానే నిలిచిందన్నారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదంతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి, తొలిసారి పెన్షన్ అందించారు. సంక్షేమంతో పాటు, విద్య, వైద్యం, ఉద్యోగాలు అందించారన్నారు. యూనివర్శిటీలు స్థాపించారు. చంద్రబాబునాయుడు ఆత్మవిశ్వాసం నినాదంతో ముందుకెళ్లారని, హైదరాబాద్ ఒక క్లాసిక్ ఎగ్జాంపుల్. ఆయన నిర్మించిన నగరంలోని 26కట్టడాలను సెల్ఫీలు తీసి, వాటి వివరాలను ప్రజలముందు ఉందామన్నారు. వాటివల్లే తెలంగాణ సంపద పెరిగిందన్నారు. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైబర్ సిటీ కట్టారన్నారు. అప్పుడు ప్రధానివాజ్ పేయ్, అమెరికా అధ్యక్షుడు క్లింటన్ వచ్చారు. అప్పుడు ఆ ప్రాంతాన్ని చూసి రాళ్లురప్పలు అన్నారని, ఇప్పుడు అదేప్రాంతం సంపదస్సృష్టి కేంద్రగా మారిందని రావుల వ్యాఖ్యానించారు. ఈ తీర్మానం ద్వారా మనపార్టీ విధానం స్పష్టంగా ప్రజలకు చెప్పదలుచుకున్నాం. రాజకీయాలు డబ్బుమయం అయ్యాయి. దాని ప్రాభవాన్ని రాజకీయాల్లో తగ్గించడానికే చంద్రబాబు 2వేలనోటు రద్దుచేయాలన్నారు. డిజిటల్ ఎకానమీని ప్రోత్సహించాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2వేలనోట్లు ప్రజల వద్ద లేవు. ఆ నోట్లన్నీ వైసీపీనేతలవద్దే ఉన్నాయన్నారు. రాష్ట్రానికి సంపద సృష్టించడం, దాన్నిపేదలకు పంచడం మననాయకుడికే తెలుసన్నారు. పీ-4 విధానం ఆచరణసాధ్యమేనా అని చాలామంది సందేహిస్తున్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే చంద్రబాబు లక్ష్యం అని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలను కలుపుతూ వాజ్ పేయ్ ప్రభుత్వం నిర్మించిన రహదారులన్నీ చంద్రబాబు సూచనల ఫలితమే అని అన్నారు. మొబైల్ టెలిఫోన్‌ని తాము విచిత్రంగా చూశాము. నేడు ప్రతి ఒక్కరిచేతిలో సెల్ ఫోన్లు ఉన్నాయి. అవిప్రజలకు చేరేలా టెలికమ్ నిబంధనలు సవరించేలా చేసి, ఆనాడున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించింది మన చంద్రబాబే అన్నారు. మన నాయకుడు చెబుతున్న పీ-4 విధానంతో పేదలు ధనవంతులు అవుతారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితా టాప్ -10లో మనభారతీయులే 5గురు. అలానే మనదేశంలోనే పేదలు ఎక్కువ. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరడానికి ఎంతో సమయం పట్టదన్నారు. యనమల ప్రవేశపెట్టిన రాజకీయతీర్మానాన్ని జాతీయ భావాలున్న ప్రాంతీయపార్టీ తరుపున బలపరుస్తున్నాను అని అన్నారు. దేశంలో మొట్టమొదటిసారి రైతురుణమాఫీ చేసింది ఎన్టీఆర్‌రే. మనపార్టీ, మననాయకులు నేడు ఆలోచిస్తే, భారతదేశం రేపు ఆలోచిస్తుంది. ఎన్టీఆర్ ఆడపిల్లలకు ఆస్తిలో సమానహక్కు కల్పిస్తే, 30ఏళ్ల తర్వాత భారతపార్లమెంట్ దానిపై చట్టంచేసిందన్నారు. దూరదృష్టి, సమర్థత ఉన్న మననాయకుడి ఆలోచనా విధానం భావితరాలకు బంగారుగని, రాజకీయాల్లో డబ్బుప్రాధాన్యం తగ్గించాల్సిన అవసరం చాలా ఉందని, ఆ దిశగా యువత ఆలోచించి, తెలుగుదేశంపార్టీకి, చంద్రబాబుకి మద్ధతుఇవ్వాలని అన్నారు.

## మహానాడులో వాలంటీర్ సేవలందించిన తెలుగుయువత



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మహానాడు 2023లో వాలంటీర్లుగా సేవలందించడం తమ పూర్వజన్మ సుకృతమని, ఆంధ్రప్రదేశ్ యువత నిరుద్యోగులకు భవిష్యత్ మీద భరోసా కల్పిస్తూ సైకో పాలనకు వ్యతిరేకంగా మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సమర శంఖారావం పూరించబోతుందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. రాజమహేంద్రవరం మహానాడు -2023లో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో జిల్లాలో పలు చోట్ల నుండి వాలంటీర్లుగా సేవలందించేందుకు తెలుగుయువత తరలి వెళ్లారు. మహానాడులో వాలంటీర్లుగా ఉగ్గిరాల మార్కండేయులు, కాటం అంజిరెడ్డి, పాదినేనిగోపి, పూర్ణ, సాయిరామ్, రాము,ప్రసాద్, రామారావు, ధర్మేంద్ర, బుల్లా కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

'నేను అన్ని ప్రశ్నలకు రాజకీయంగా బదులివ్వగలను. నేనేమీ మానసిక వికలాంగుడిని కాదు. దేశం పట్ల నాకో విజన్ ఉంది. నేను రాజకీయంగా ఏదైనా ప్రకటనలు చేస్తే.. అవి ఎన్నో మలుపులు తిరుగుతాయి'. - రామ్‌దేవ్ బాబా



## కర్ణాటక కేబినెట్ విస్తరణ

### 24 మందికి చోటు



కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్తగా 24 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కలిపి మంత్రుల సంఖ్య 26కి చేరింది. ప్రమాణస్వీకారం చేసిన వారిలో హెచ్‌కే పాటిల్, కృష్ణ బైరేగౌడ, ఎన్ చెలువరాయస్వామి, కె వెంకటేష్, హెచ్‌సీ మహదేవప్ప, కర్ణాటక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ ఖండ్రే, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దినేష్ గుండూరావు ఉన్నారు. శనివారం సిద్ధరామయ్య మంత్రివర్గంలో మంత్రులుగా కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వారం తర్వాత మంత్రివర్గ విస్తరణ జరుగుతోంది. పైన పేర్కొన్న పేర్లతో పాటు క్యాతసంద్ర ఎన్ రాజన్న, శరణబసప్ప దర్శనాపూర్, శివానంద్ పాటిల్, రామప్ప బాలప్ప తిమ్మాపూర్, ఎస్ ఎస్ మల్లికార్జున్, శివరాజ్ సంగప్ప తంగడగి, శరణప్రకాష్ రుద్రప్ప పాటిల్, మంకాల్ వైద్య, లక్ష్మీ హెబ్బాల్కర్, రహీంఖాన్, సంతోష్ లక్కర్, ఎస్ సుధాకర్, సుధాకర్, డి సుధాకర్ బీఎస్, మధు బంగారప్ప, ఎంసీ సుధాకర్, బి నాగేంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. సిద్ధరామయ్య, శివకుమార్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, రణదీప్ సూర్జేవాలా సహా కేంద్ర అగ్రనేతల మధ్య గంటల తరబడి చర్చల అనంతరం 24 మంది ఎమ్మెల్యేల పేర్లను ఖరారు చేశారు. గత శనివారం సిద్ధరామయ్య, డికె శివకుమార్ వరుసగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## భారీ వర్షంతో ఢిల్లీ అతలాకుతలం

### విమానాల రాకపోకలకు అంతరాయం



శనివారం భారీవర్షంతో దేశరాజధాని నగరం ఢిల్లీ అతలాకుతలమైంది. జాతీయ రాజధాని ప్రాంతంలో శనివారం ఉదయం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలపై ప్రభావం చూపింది. భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం ఉదయం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. వాతావరణంలో మార్పు ఉత్తర భారతదేశంలో ఉన్న వేడి వాతావరణ పరిస్థితుల నుండి ఉపశమనం కలిగించింది.

## ప్రధాని మోదీ అధ్యక్షతన నీతిఆయోగ్ సమావేశం

### ఆరుగురు సీఎంల గైర్హాజరు

శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతిఆయోగ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆరుగరు ముఖ్యమంత్రులు గైర్హాజరయ్యారు. వారిలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, మమత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఉన్నారు. రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, కేరళ సీఎం పినరయి విజయన్, పంజాబ్ భగవంత్ మాన్, బిహార్ సీఎం నితీశ్ కుమార్, తెలంగాణ సీఎం కే చంద్రశేఖర్ రావు, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. గెహ్లాట్ సమావేశానికి హాజరుకాకపోవడానికి ఆరోగ్య కారణాలను ఉదహరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ అధికారిక విదేశీ పర్యటనలో ఉన్నారు. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులపై ఒత్తిడి, మహిళా సాధికారత, ఆరోగ్యం, పోషకాహారం, నైపుణ్యాభివృద్ధి, ప్రాంత అభివృద్ధి, సామాజిక మౌలిక సదుపాయాల కోసం గతి శక్తి వంటి ఎనిమిది ప్రముఖ ఇతివృత్తాలు రోజంతా జరిగే సమావేశంలో చర్చించారు.

# మణిపూర్‌లో చెదురుమదురు ఘటనలు

### కేంద్ర మంత్రి ఘెరావ్‌కు యత్నం

### ఆపరేషన్ వెపన్ రికవరీని ప్రారంభించిన సైన్యం



మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు అధికారం యంత్రాంగం సైన్యంతో తీవ్రంగా కృషిచేస్తున్నప్పటికీ అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఒక పక్క మణిపూర్‌లో హింస కొనసాగుతుండగా, మరోపక్క ఆపరేషన్ వెపన్ రికవరీని సైన్యం ప్రారంభించింది. శుక్రవారం ఇంఫాల్ తూర్పు జిల్లాలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ నివాసాన్ని ఘెరావ్ చేయడానికి కొంతమంది వ్యక్తులు ప్రయత్నించారు. మరో వర్గానికి చెందిన మిలిటెంట్ల నుంచి స్థానికులను రక్షించడానికి కలహాలతో దెబ్బతిన్న రాష్ట్రంలో ప్రభుత్వం తగినంతగా చేయడం లేదని అధికారులు శు క్రవారం తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్ బిరెన్ సింగ్ మరోసారి శాంతి సామరస్యాలను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని సాధారణీకరించడానికి అన్ని వర్గాలు, వాటాదారులతో శాంతి చర్చలు జరుపుతున్నట్లు ప్రకటించారు. మరోవైపు శాంతిని నెలకొల్పేందుకు ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం ద్వారా మణిపూర్‌లో ప్రత్యర్థులను ఆర్మీ నిర్వీర్యం చేసింది. ఇంఫాల్ లోయ అంచున ఉన్న కాంగ్‌పోక్పి జిల్లాలోని గ్రామంపై శుక్రవారం దాడి చేసిన సైన్యం, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఆయుధాల కోసం వెతుకుతున్నారు. గత కొద్ది రోజులుగా ఆయా వర్గాల ప్రజలు ఒకరిపై మరొకరు దాడులకు దిగుతూ హత్యాకాండలకు పాల్పడుతున్నారని ఆర్మీ సీనియర్ అధికారి తెలిపారు.

వారి వద్ద ఉన్న ఆయుధాలు శాంతియత్నాలకు విఘ్నం కలిగిస్తున్నాయని ఆయన చెప్పారు. అందుకోసమే తాము ఆపరేషన్ వెపన్ రికవరీని ప్రారంభించామని పేర్కొన్నారు. సైనికులు స్వాధీనం చేసుకుంటున్న ఆయుధాల్లో ఎక్కువ భాగం విదేశాలకు చెందినవి కావడమే ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని అంటున్నారు.

## 'దామ్' మాల్‌వేర్‌తో జాగ్రత్త

### కేంద్రం హెచ్చరికలు



ఆండ్రాయిడ్ మాల్‌వేర్ 'దామ్'తో ముప్పు పొంచి ఉందని కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ వైరస్ మొబైల్ ఫోన్లలోకి చొరబడి ముఖ్యమైన సమాచారాన్ని హ్యాక్ చేస్తుందని, కాల్ రికార్డులు, కాంటాక్టులు, హిస్టరీ, కెమెరా తదితరాలను తన అధీనంలోకి తీసుకుంటుందని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తాజాగా హెచ్చరించింది. ఈ మేరకు మొబైల్ వినియోగదారులు జాగ్రత్త వహించాలని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయొద్దని కోరింది. సెక్యూరిటీ ప్రోగ్రామ్‌లను కూడా బోల్తా కొట్టింది, అందుకు అనుగుణంగా రాన్‌సమ్‌వేర్‌ను డెవలప్ చేసుకునే సామర్థ్యం ఈ మాల్‌వేర్‌కు ఉందని ది ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తెలిపింది. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు, ఫిషింగ్, హ్యాకింగ్‌ల నుంచి సైబర్ స్పేస్‌ను రక్షించేందుకు ఈ విభాగం కృషి చేస్తుంది.

ఒకసారి దామ్ మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత మొబైల్ సెక్యూరిటీ వ్యవస్థను మభ్యపెడుతుంది. డేటాను తస్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఒకసారి దాని ప్రయత్నం ఫలిస్తే చాలు ఫోన్‌లోని రీడింగ్ హిస్టరీ, బుక్‌మార్క్స్ తదితర కీలక సమాచారాన్ని దొంగలిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్ ప్రాసెస్‌ను నిలిపేస్తుంది. కాల్ డేటాను సైతం హ్యాక్ చేస్తుందని సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తెలిపింది. సమాచారం మొత్తాన్ని తస్కరించిన తర్వాత దానిని '.%వఅష%' ఫార్మాట్ ఎన్‌క్రిప్ట్ చేసుకొని, ఒరిజినల్ డేటాను డిలీట్ చేస్తుందని పేర్కొంది. దీని బారిన పడకుండా ఉండాలంటే అనుమానాస్పద యూఆర్‌ఎల్స్‌ను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా మెసేజ్ చేస్తే స్పందించవద్దని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ కోరింది.

## ఆ ఇద్దరూ నకిలీ ర్యాంకర్లే.. క్రిమినల్ చర్యలు తీసుకుంటాం: యూపీఎస్సీ

దిల్లీ: యూపీఎస్సీ ఫలితాల్లో తమకు ర్యాంకు వచ్చిందంటూ మధ్యప్రదేశ్, హరియాణాకు చెందిన ఇద్దరు అభ్యర్థులు చేసిన ప్రకటనలు మోసపూరితమని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) స్పష్టంచేసింది. వారిద్దరూ తమలాంటి పేర్లతో ఉన్న వేరే అభ్యర్థుల నంబర్లను చూపించి తమకే ర్యాంకులు వచ్చినట్లు తప్పుదోవపట్టించారంది. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు శు క్రవారం ఒక ప్రటకనలో పేర్కొంది. మధ్యప్రదేశ్‌కు చెందిన అయేషా మక్రానీ, అయేషా ఫాతిమాల్లో తొలి వ్యక్తి అబద్ధాలు చెప్పారని, రెండో వ్యక్తి నిజమైన అభ్యర్థి అని, ఆమెకు 184వ ర్యాంకు వచ్చినట్లు స్పష్టంచేసింది. "అయేషా మక్రానీ (తండ్రి సలీముద్దీన్ మక్రానీ) తనకు ర్యాంకు వచ్చినట్లు డాక్యుమెంట్లను ఫోర్జ్ చేసింది. ఆమె రోల్ నంబరు 7805064తో... 2022 జూన్ 5న జరిగిన ప్రిలిమ్స్‌ను రాయగా జనరల్ స్టడీస్ పేపర్-1లో 22.22, పేపర్-2లో 21.09 మార్కులు వచ్చాయి. ఈమె తదుపరి దశకు వెళ్లలేదు. మరోవైపు రోల్ నంబరు 7811744తో పరీక్ష రాసిన అయేషా ఫాతిమా (తండ్రి నిజాముద్దీన్) నిజమైన అభ్యర్థి. ఆమె 2022 సివిల్స్‌లో 184వ ర్యాంకు పొందారు. అలాగే.. హరియాణాలోని రేవారీ ప్రాంతానికి చెందిన తుషార్‌ది అబద్ధపు కథే. ఇతను 2022లో రోల్ నంబరు 2208860తో ప్రిలిమ్స్ రాశాడు. అతనికి జనరల్ స్టడీస్ పేపర్-1లో మైనస్ 22.89, పేపర్-2లో 44.73 మార్కులు వచ్చాయి.